



RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 13 | శుక్రవారం 31 జనవరి 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 13 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 31 FRIDAY JANUARY 2025 PAGES : 8 Rs :2-00


### ప్రభుత్వం, ప్రజల మధ్య వారధి...

## 'మన మిత్ర' వాట్సాప్ గవర్నెన్స్: మంత్రి నారా లోకేశ్



**'మన మిత్ర' పేరుతో వాట్సాప్ గవర్నెన్స్ ను ప్రారంభించిన మంత్రి లోకేశ్**

**ప్రజల చేతిలోనే ప్రభుత్వం, ప్రజల చేతిలో పాలన, మాది ప్రజాప్రభుత్వం నినాదంతో వాట్సాప్ గవర్నెన్స్**

**ధృవపత్రాల కోసం ఎవరూ ఇబ్బంది పడకూడదనే వాట్సాప్ గవర్నెన్స్ అని వ్యాఖ్య**

**మొదటి విడతలో అందుబాటులోకి 161 రకాల పౌర సేవలు**

**దీనికోసం అధికారిక వాట్సాప్ నెంబర్ 9552300009 కేటాయింపు**

అమరావతి : 'మన మిత్ర' ప్రజల చేతిలోనే ప్రభుత్వం, ప్రజల చేతిలో పాలన, మాది ప్రజాప్రభుత్వం అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. ప్రజలు ధృవపత్రాలు, ఇతర సేవల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పనిలేకుండా పౌర సేవలను వేగవంతంగా అందజేసేందుకు వాట్సాప్ గవర్నెన్స్ కు కూటమి ప్రభుత్వం నాంది పలికింది. దేశంలో తొలిసారిగా 'మన మిత్ర' పేరుతో ఏపీ ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ కు శ్రీకారం చుట్టింది. ఈ సేవలను ఉండవల్లిలోని నివాసంలో ఈరోజు మంత్రి లోకేశ్ లాంఛనంగా ప్రారంభించారు. దీనికోసం అధికారిక వాట్సాప్ నెంబర్ 9552300009ను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... యువగళం పేరుతో 3,132 కి.మీల పాదయాత్ర చేశాను.

### పుంగనూరు ఓటర్ల లిస్టు కంటే...

## పెద్దిరెడ్డి పాపాల లిస్ట్ పెద్దది: పంచుమర్తి అనురాధ



అమరావతి: మాజీ మంత్రి, వైసీపీ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అటవీ భూములను ఆక్రమించుకున్నారనే ఆరోపణలతో ఏపీ ప్రభుత్వం విచారణకు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ పెద్దిరెడ్డిపై విరుచుకుపడ్డారు. పెద్దిరెడ్డి పగలు పూజలు చేస్తూ, రాత్రిళ్లు దోపిడీలు చేస్తుంటారని విమర్శించారు. జగన్ కు ఏమాత్రం తగ్గకుండా పెద్దిరెడ్డి అవినీతికి పాల్పడ్డారని దుయ్యబట్టారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని చేయాల్సిన పాపాలన్నీ చేశారని... ఇప్పుడు తనకేమీ తెలియదు అంటే సరిపోతుందా? అని ప్రశ్నించారు.శాండ్, ల్యాండ్, వైన్ మాఫియాతో వేల కోట్లు కొల్లగొట్టారని అనురాధ విమర్శించారు. శివశక్తి పేరుతో పాడి రైతుల కష్టార్జితాన్ని దోచుకున్నారని మండిపడ్డారు. మదనపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఫైల్స్ తగలబడిన ఘటనలో తనకేమీ సంబంధం లేకపోతే... పెద్దిరెడ్డి ముందస్తు బెయిల్ ఎందుకు తెచ్చుకున్నారని ప్రశ్నించారు. పుంగనూరు ఓటర్ల లిస్ట్ కంటే... పెద్దిరెడ్డి చేసిన పాపాల లిస్ట్ పెద్దదని అన్నారు. 75 ఎకరాల అటవీ భూమిని ఆక్రమించుకోవడమే కాకుండా... ప్యాలెస్ కట్టుకుని, రోడ్డు వేసుకున్నారని అనురాధ విమర్శించారు. రేణిగుంట విమానాశ్రయం దగ్గర పెద్దిరెడ్డి భార్య పేరుతో 20 ఎకరాల ప్రభుత్వ భూమిని రిజిస్టర్ చేసుకున్నది నిజం కాదా? అని ప్రశ్నించారు. పెద్దిరెడ్డి తన అవినీతి సామ్రాజ్యాన్ని దేశవ్యాప్తం చేశారని అన్నారు.

## సిఎం చంద్రబాబు అధ్యక్షతన స్టేట్ ఇన్వెస్టిమెంట్ ప్రమోషన్ బోర్డ్ మూడవ సమావేశం

**అమరావతి:** రాష్ట్రంలో పెట్టుబడులపై కూటమి ప్రభుత్వ ప్రయత్నాలు మంచి ఫలితాలను ఇస్తున్నాయి. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వివిధ రంగాలకు చెందిన పారిశ్రామికవేత్తలు ఆసక్తి చూపుతున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో గురువారం జరిగిన స్టేట్ ఇన్వెస్టిమెంట్ ప్రమోషన్ బోర్డ్ మూడో సమావేశంలో 15 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపారు. దీంతో ఎస్ఐపిబీ ఇప్పటివరకు ఆమోదం తెలిపిన పెట్టుబడుల విలువ రూ. 3 లక్షల కోట్లు దాటాయి. వీటితో పాటు అర్సెల్లార్ మిట్టల్, ఎన్టిపిసి, హెచ్‌పిసిఎల్, బిపిసిఎల్ వంటి సంస్థలు పెట్టుబడులకు ఇప్పటికే లైన్‌క్లియర్ అయ్యింది. రూ. 1.36 లక్షల కోట్లతో ఏర్పాటయ్యే అర్సెల్లార్ మిట్టల్ స్టీల్ పరిశ్రమకు, రూ. 96,000 కోట్లతో ఏర్పాటయ్యే బిపిసిఎల్ వంటి ప్రాజెక్టులకు మరో మూడు నెలల్లో శంకుస్థాపన చేయనున్నారు. ఈ మేరకు అన్ని అనుమతులు పూర్తి చేసి ప్రాజెక్టులను గ్రౌండ్ చేయాలని సిఎం అధికారులను ఆదేశించారు.



**7 నెలల్లో మూడుసార్లు ఎస్ఐపిబి సమావేశం** :రాష్ట్ర ప్రభుత్వం గడిచిన 7 నెలల కాలంలో తీసుకువచ్చిన పాలసీలు, అందిస్తున్న సహకారంతో పెట్టుబడుల రాక ఆశాజనకంగా సాగుతోంది. మొదటి ఎస్ఐపిబి సమావేశంలో రూ. 83,987 కోట్లు, రెండో ఎస్ఐపిబిలో రూ. 1,82,162 కోట్ల పెట్టుబడులకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ రోజు జరిగిన మూడవ ఎస్ఐపిబి సమావేశంలో మరో రూ. 44,776 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపింది. నేడు ఆమోదం పొందిన 15 ప్రాజెక్టుల ద్వారా రూ. 19,580 మందికి ఉపాధి లభిస్తుంది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇప్పటివరకు రూ. 3,10,925 కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపిబి ఆమోదం తెలిపింది. వీటి ద్వారా 3,12,576 మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలుగనున్నాయి.

**ప్రాజెక్టుల పురోగతిపైనా సమీక్ష** :పెట్టుబడులు త్వరితగతిన కార్యరూపం దాల్చేలా అధికారులు ట్రాకింగ్ చేయాలని సిఎం సమావేశంలో అధికారులకు సూచించారు. రూ.10 కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టే ప్రతి ప్రాజెక్టు పురోగతిని తప్పనిసరిగా ట్రాకింగ్ చేయాలని సిఎం ఆదేశించారు. గత రెండు ఎస్ఐపిబి సమావేశాల్లో ఆమోదం తెలిపిన ప్రాజెక్టుల పురోగతి పైనా ఈ రోజు చర్చించారు. ఒప్పందాలపై పరిశ్రమల యాజమాన్యాలతో నిరంతరం చర్చలు జరుపుతూ సాధ్యమైనంత త్వరగా ప్రాజెక్టులు గ్రౌండ్ అయ్యేలా చూడాలని సిఎం సూచించారు. అధికారులు, మంత్రులు పెట్టుబడులను ట్రాక్ చేయడం ద్వారా త్వరితగతిన ఫలితాలు చూపించాలన్నారు. తీవ్రమైన పోటీ నెలకొన్న నేటి పరిస్థితుల్లో ఫలితాలు రావాలంటే స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలు చేసి చూపాలని అధికారులకు సిఎం సూచించారు. రాష్ట్ర స్థాయిలో అనుమతులు, క్షేత్రస్థాయిలో పనులపై కలెక్టర్లతో సమీక్ష జరపాలని ప్రధాన కార్యదర్శికి సిఎం సూచి ంచారు. పెట్టుబడులపై దిగ్గజ సంస్థలు, జాతీయ-అంతర్జాతీయ పారిశ్రామిక వేత్తల నుంచి వస్తున్న స్పందన సంతృప్తికరంగా ఉందని అన్నారు. పర్యాటక ప్రాజెక్టులపై దృష్టి పెట్టాలని... ఈ రంగంలో 20 శాతం వృద్ధి సాధించాలని చెప్పారు.

**తాజా పెట్టుబడుల వివరాలు** :ఎస్ఐపిబి మూడో సమావేశంలో ఆమోదం తెలిపిన 15 ప్రాజెక్టులు.. పునరుత్పాదక విద్యుత్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో రానున్నాయి.

**నవయుగ ఇంజినీరింగ్** :అల్లూరి సీతారామరాజు జిల్లా గుజ్జిలిలో 1,500 మెగావాట్లతో, చిత్తంవలసలో 800 మెగావాట్ల ప్రాజెక్టును నవయుగ ఇంజినీరింగ్ కంపెనీ లిమిటెడ్ రూ. 14,328 కోట్లతో ఏర్పాటు చేస్తోంది. 3,450 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి.

**మేఘా ఇంజినీరింగ్** : అన్నమయ్య జిల్లాలో కొమ్మూరులో మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ రూ. 10,300 కోట్లతో 3,000 మందికి ఉపాధి కలిగేలా పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టును నెలకొల్పనుంది.

## మహాకుంభమేళాలో అగ్నిప్రమాదం



న్యూఢిల్లీ : ఉత్తరప్రదేశ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో మరోసారి అపశృతి చోటుచేసుకుంది. ప్రయాగ్‌రాజ్ సెక్టార్ 22లోని ఛట్‌నాగ్ ఘాట్ వద్ద ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో సుమారు 15 గుడారాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. వెంటనే స్పందించిన అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చింది.ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని అధికారులు తెలిపారు. దాదాపు పదిరోజుల క్రితం రెండు గ్యాస్ సిలిండర్లు పేలి భారీగా మంటలు చెలరేగిన ఘటనలో 18 టెంట్లు కాలిపోయాయి. అంతేకాకుండా, నిన్న జరిగిన తొక్కిసలాటలో పలువురు భక్తులు ప్రాణాలు కోల్పోయారు.

## ఏపీ డీజీపీగా హరీశ్ కుమార్ గుప్తాకు అదనపు బాధ్యతలు

**ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్**



అమరావతి: ఏపీ నూతన డీజీపీగా హరీశ్ కుమార్ గుప్తా నియమితులయ్యారు. ఈ నెల 31న పదవీ విరమణ చేయనున్న ద్వారకా తిరుమలరావు స్థానంలో ఆయనను ప్రభుత్వం ఎంపిక చేసింది. ప్రస్తుతం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న హరీశ్ కుమార్ గుప్తాకు డీజీపీగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో కేంద్ర ఎన్నికల కమిషన్ అప్పటి డీజీపీ కేవీ రాజేంద్రనాథ్‌రెడ్డిని తప్పించి హరీశ్ కుమార్ గుప్తాను ఎంపిక చేసింది. దీంతో ఆయన కొన్నిరోజుల పాటు డీజీపీగా బాధ్యతలు నిర్వహించారు. అయితే చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీనియారిటీకి ప్రాధాన్యం ఇస్తూ ద్వారకా తిరుమలరావును డీజీపీగా నియమించింది. ఆ నేపథ్యంలో హరీశ్ కుమార్ గుప్తా రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీగా నియమితులయ్యారు. గుప్తా 1992 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి. ద్వారకా తిరుమలరావు ఈ నెల 31న పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో డీజీపీ స్థానానికి ఆయన తర్వాత సీనియారిటీ పరంగా అగ్నిమాపక శాఖ డీజీ మాదిరెడ్డి ప్రతాప్ (1991 బ్యాచ్) ఉన్నారు. అయితే శాంతి భద్రతల విభాగంతో పాటు హోం శాఖ ముఖ్య కార్యదర్శిగా, జైళ్ల శాఖ డీజీగా, ఎన్నికల సమయంలో డీజీపీగానూ పనిచేసిన అనుభవం ఉన్న హరీశ్ కుమార్ గుప్తా పనితీరుపై సంతృప్తితో ఉన్న చంద్రబాబు ప్రభుత్వం నూతన పోలీస్ బాస్‌గా ఆయనను ఖరారు చేసినట్లు తెలుస్తోంది.

### 'మన మిత్ర' వాట్సాప్ గవర్నెన్స్ ప్రారంభం...

## అన్ని సేవలు వాట్సాప్ లోనే లభ్యం



అమరావతి: 'మన మిత్ర - ప్రజల చేతిలో ప్రభుత్వం' పేరుతో ఏపీ ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ కు శ్రీకారం చుట్టింది. ఈ సేవలను ఉండవల్లిలోని నివాసంలో మంత్రి లోకేశ్ ప్రారంభించారు. పౌర సేవలను అందిం చడంతో పాటు ప్రజల నుంచి వినతులను స్వీకరించడం, వారికి అవసరమైన సమా చాన్ని అందించడం, వారికి అవసరమైన సర్టిఫికెట్లను జారీ చేయడం వంటి సేవలు వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందుతాయి. దీనికోసం వాట్సాప్ నంబర్ 95523 00009ను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. మన మిత్ర ద్వారా తొలి విడతలో 161 రకాల సేవలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోంది. తొలి విడతలో ఆర్టీసీ, రెవెన్యూ, మున్సిపల్, ఇంధన, దేవాదాయ తదితర శాఖల్లో సేవలు అందుతాయి. సర్టిఫికెట్లు, పత్రాల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రజలు తిరగాల్సిన అవసరం ఉండదు. వాట్సాప్ ద్వారా ఏ సమాచారాన్నయినా సందేశాల ద్వారా ప్రజలకు పంపిస్తారు. వర్షాలు, వరదలు, విద్యుత్తు, వైద్యారోగ్యం, సబ్ స్టేషన్ల మరమ్మ తులు, పర్యాటకం, మౌలిక వసతులు తదితర సమాచారం అం దిస్తారు. వివిధ శాఖలకు సంబం ధించిన పలు సర్టిఫికెట్లను వాట్సాప్ ద్వారా పొం దవచ్చు. ట్రేడ్ లైసెన్సులు, ల్యాండ్ రికా ర్డుల వంటి సర్టిఫికెట్లు పొందవచ్చు. ఆస్తి పన్నులు, విద్యుత్ బిల్లులు వంటివి వాట్సాప్ ద్వారా చెల్లిం చవచ్చు. వినతులు, ఫిర్యాదులు ఇవ్వాల నుకునే వారు.... వాట్సాప్ నంబర్ కు మెసేజ్ చేస్తే ఒక లింక్ వస్తుంది. అం దులో పేరు, చిరునామా, ఫోన్ నంబర్ టైప్ చేసి... వినతి ఏమిటో టైప్ చేయాలి. వెంటనే వారికి ఒక రిఫరెన్స్ నెంబర్ వస్తుంది. ఆ రిఫరెన్స్ నంబర్ ద్వారా వినతి పరిష్కారం ఎంత వరకు వచ్చిందో తెలుసుకోవచ్చు.

# ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు ఫిబ్రవరి 3న నోటిఫికేషన్

**విజయనగరం**:శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ నియోజకవర్గం ఎం.ఎల్.సి ఎన్నిక కోసం ఈ నెల 29 న షెడ్యూల్ వెలువడినందున ఆ రోజు నుంచే ఎన్నికల కోడ్ అమలులోనికి వచ్చిందని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తెలిపారు.ఈ ఎన్నిక కోసం విశాఖపట్నం జిల్లా కలెక్టర్ రిటర్నింగ్ అధికారిగా వ్యవహరిస్తారని, విశాఖపట్నం శ్రీకాకుళం, విజయనగరం మన్యం, అనకాపల్లి, ఏ.ఎస్.ఆర్ జిల్లాల డి.ఆర్.ఓ లు సహాయ రిటర్నింగ్ అధికారులుగా ఉంటారని తెలిపారు. ఫిబ్రవరి 3 న విశాఖపట్నం జిల్లా కలెక్టర్ నోటిఫికేషన్ విడుదల చేస్తారని, నామినేషన్ల స్వీకరణకు ఫిబ్రవరి 10 వ తేదీ ఆఖరు తేదీయని, 11 న స్క్రూటినీ, 13 న ఉపసంహరణ కు అవకాశం ఉందని తెలిపారు. ఫిబ్రవరి 27 న ఎన్నిక ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు జరుగుతుందని ఓట్ల లెక్కింపు మార్చ్ 3 న ఉంటుందని, మార్చి 8 లోపల ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుందని స్పష్టం చేసారు. ఎన్నికల నిర్వహణ పై గురువారం తహసిల్దార్లు , స్టేషన్ హౌస్ అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు ఆదేశాలను జారీ చేసారు. ఎన్నికల కోడ్




సాధారణ ఎన్నికలకు ఉన్నట్లే ఉంటుందని, పొలిటికల్ ప్రతినిధుల అధికారిక కార్యక్రమాలు ఉండకూడదని, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయకూడదని, పొలిటికల్ పోస్టర్లు, ఫ్లెక్షి లు తొలగించాలని తెలిపారు. మోడల్ కోడ్ అమలు బృందాలు, ఎఫ్.ఎస్.టి బృందాలు పని చేస్తాయని తెలిపారు. రూట్ అధికారులు, సూక్ష్మ పరిశీలకులను నియమించి, వారికీ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్ లను ఆర్.డి.ఓ లు గుర్తించాలని తెలిపారు. తహసిల్దార్, స్టేషన్ హౌస్ ఆఫీసర్ వెంటనే తమ పరిదిలోనున్న పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి, అన్నిరకాల వసతులు ఉన్నవి లేనిది తనిఖీ చేసుకోవాలని తెలిపారు. వాహనాల కోసం, బాలెట్ బాక్స్ ల కోసం ఇండెంట్ పెట్టాలని తెలిపారు. బాలెట్ పేపర్ ద్వారా ఓటింగ్ జరుగుతుంది కావునా బాలెట్ బాక్స్ లను తనిఖీ చేసి ఆయిల్ వేసి సిద్ధంగా ఉంచాలని తెలిపారు. జిల్లాలో 29 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, ప్రతి మండలం లో ఒక పోలింగ్ కేంద్రం ఉందని, విజయనగరం లో 3 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, జిల్లాలో 4937 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారని, వారిలో 3100 మంది పురుషులు కాగా 1837 మంది మహిళా ఓటర్లు ఉన్నారని తెలిపారు.అదనపు ఎస్.పి సౌమ్య లత మాట్లాడుతూ మోడల్ కోడ్ పక్కాగా అమలు జరపాలని, , సెక్యూరిటీ విషయం లో అన్ని పోలింగ్ కేంద్రాలను ఎస్.హెచ్.ఓ లు పరిశీలించి వారి అవసరతను తెలియజేయాలని తెలిపారు. ఎస్.హెచ్.ఓ లు ఫ్లయింగ్ స్క్వాడ్ గా ఉంటారని, ఒక వీడియో గ్రాఫర్ ను కూడా వారితో పెట్టాలని , ఆర్.డి.ఓ లు, తహసిల్దార్ల తో సమన్వయం చేసుకుంటూ పని చేయాలనీ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జే.సిసేతు మాధవన్ పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంతాల్లో..

# విద్యా, వైద్య వ్యవస్థలు పటిష్టం..!



**ఏలూరు,:** గిరిజన ప్రాంతాల్లో విద్యా, వైద్యం, ఇతర మౌలిక సదుపాయాలను పటిష్టం చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో కె.ఆర్.పురం ఐటిడిఏ పరిధిలో విద్యా, వైద్యం, మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ వెట్రిసెల్వి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చక్కటి దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రంలోనే ఆదర్శ ఐటిడిఏగా కె.ఆర్.పురం ఐటిడిఏ ను నిలిపే దిశగా అన్ని శాఖలు సమన్వయంతో సమష్టి కృషి చేయాలన్నారు. ఐటిడిఏ పరిధిలో విద్యుత్ సౌకర్యం లేని ఏ ఒక్క గిరిజన గ్రామం ఉండకూడదన్నారు. గిరిజన ప్రాంతంలో రోడ్డు కనెక్టవిటి, టెలిఫోన్ కనెక్టవిటీ, అంతర్గత రహదారులు, త్రాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలను వేగవంతంగా అభివృద్ధి పర్చాలన్నారు. సమావేశంలో పీసా గ్రామ ఎన్నికల నిర్వహణపై సమీక్షించారు.

**పదోతరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించండి..:**కేవలం గురుకుల, ఆశ్రమ పాఠశాలలే కాకుండా గిరిజన ప్రాంతంలోని అన్ని విద్యాసంస్థల్లో విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపర్చాలన్నారు. పదోతరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలనే ధృక్పధంతో కృషిచేయా లన్నారు. గతం కంటే ఈసారి మరింత మెరుగైన ఫలితాలు సాధించే లక్ష్యంతో ముందుకు వెళ్లాల న్నారు. తరగతి గదుల్లో పాఠాలు భోదిస్తునే, వెను కబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. విద్యార్థులకు ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు.

**మెరుగైన వైద్య సేవలు అందించాలి:**గిరిజన ప్రాంతాల్లో వైద్యంపై మరింత ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. మాతా శిశు మరణాలు నిర్మూలనకు



కృషిచేయాలన్నారు. గర్భిణీలు, బాలింతల విషయాల్లో దృష్టి పెట్టాలన్నారు. నెలలు నిండిన గర్భిణీల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. హైరిస్క్ కలిగిన గర్భిణీలకు సురక్షిత ప్రసవాలు జరిగేందుకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలన్నారు. ఇందుకోసం ముందస్తుగా వారిని గుర్తించి సంబంధిత యాప్ లో నమోదు చేయాలన్నారు. శిశువులకు నూరుశాతం అవసరమైన వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించాలన్నారు. గిరిజన ప్రాంతాల్లో 28 రోజుల నుండి 2 సంవత్సరాల లోపు శిశువుల మరణాలకు సంబంధించి బాలురు, బాలికల విడి విడిగా నివేదికను అందజేయాలన్నారు. ఐటిడిఏ పరిధిలో 104,108 తల్లీ,బిడ్డ సేవలను సమీక్షించారు. అదే విధంగా మలేరియా, డెంగ్యూ, ఫైలేరియా, చికెన్ ఫాక్స్, వంటి వ్యాధుల నిర్మూలనపై చేపట్టిన చర్యలపై సమీక్షించారు. హిమోగ్లోబిన్ పరీక్షల్లో సికిల్ సెల్ ఎనీమియా పాజిటివ్ వారిని గుర్తించేందుకు అవసరమైన పరీక్ష కిట్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు.

**మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టాలి..:**మన గిరిజన ప్రాంతం అంతా మారుమూల ప్రాంతం కాదని ఇక్కడ అభివృద్ధి చేయడానికి ఎంతో పరిధి ఉందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని గిరిజన ప్రాంతంలో అవసరమైన మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. రానున్న నూరు రోజుల్లో చేపట్టే కార్యక్రమాలపై కార్యాచరణను రూపొందించుకోవాలన్నారు.ఆదిశగా ప్రగతిచూపించాలన్నారు. అంగన్వాడీ భవనాల నిర్మాణం, పలు రహదారుల ఏర్పాట్లు, మల్టీపర్పస్ సెంటర్లు నిర్మాణం, తదితర మౌలిక సదుపాయాలతోపాటు ఇళ్లకు సంబంధించిన ప్రగతిని చూపించి త్వరితగతిన నిర్మాణాలు జరిగేలాచూడాలన్నారు. గిరిజన ప్రాంతాల్లో విటిజిఎస్ ద్వారా అడ్డాకుల తయారీ, వేరుశెనగ, జీడిపప్పు, చాక్ లెట్ తయారీ తదితర అంశాలపై శ్రద్ధ చూపించాలన్నారు. త్రాగునీటికి ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఐటిడిఏ పివో కె.రాములు నాయక్, ఏపివో పి.వి.ఎస్. నాయుడు, ట్రైబుల్ వెల్ఫేర్ ఇఇ లత, ట్రైబుల్ వెల్ఫేర్ ఎస్డిసి ఐ. కిషోర్, పంచాయితీరాజ్ ఇఇ కె. శ్రీను, ఇన్ చార్జి డిప్యూటీ డిఎంహెచ్ఓ డా. సురేష్, ఐసిడిఎస్, హౌసింగ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కృత్రిమ మేధస్సుపై పట్టు సాధించాలి

## వరంగల్ "నిట్" ఆచార్యులు డాక్టర్ వెంకట కృష్ణ

**తాడేపల్లిగూడెం,:** భవిష్యత్తు కృత్రిమ మేధస్సుదేనని వరంగల్ నిట్ సిఎస్ఈ విభాగం ఆచార్యులు డాక్టర్ వెంకట కృష్ణ తెలిపారు. ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్, ప్రొఫెసర్, డాక్టర్ ఎన్.వి.రమణారావు ఆధ్వర్యంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి పర్యవేక్షణలో సంస్థలోని ఇన్నోవేషన్ ఇంక్యుబేషన్ సెంటర్ (ఐఐసి) సహకా రంతో జనరేటివ్ ఏఐ అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్, అసోసియేట్ డీన్ డాక్టర్ శ్రీ ఫణి కృష్ణ కర్రి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథి డాక్టర్ వెంకట కృష్ణ మాట్లాడుతూ ప్రస్తుత డిజిటల్ యుగంలో ఎప్పటికప్పుడు కొత్త కొత్త సాంకేతికతలు ఆవిష్కృతం అవుతున్నాయని తెలి పారు. కంపెనీలు, పరిశ్రమలు, సంస్థలు వంటి పలు రంగాల్లో కృత్రిమ మేధ సాంకేతిక పరిజ్ఞానం వినియోగం రోజురోజుకు పెరుగుతుందని, అందుకు తగ్గట్టుగానే కొత్త కొత్త ఉద్యోగ అవకాశాలు పుట్టుకొ స్తున్నాయని చెప్పారు. విద్యార్థులు వాటిని అందిపుచ్చుకుని ఉన్నత స్థానా లకు ఎదగాలని వివరించారు. ఏపీ నిట్ డీన్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ డాక్టర్ జిఆర్కే శాస్త్రి మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు, మిషన్ లెర్నింగ్ వంటి నూతన సాంకేతికతలపై విద్యార్థులు పట్టు సాధించి, సమాజహిత అవసరాలకు అనుగుణంగా నూతన ఆవిష్కరణలపై దృష్టిసారించాలని వివరిం చారు. అనంతరం కృత్రిమ మేధస్సు ప్రాధాన్యత, ఉద్యోగ అవకాశాలు వంటి విషయాలపై విద్యార్థుల



సందేహాలను డాక్టర్ వెంకట కృష్ణ నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు డాక్టర్ కార్తికేయ శర్మ, డాక్టర్ పి.శంకర్, డాక్టర్ నగేష్ భట్టు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మునికి ఘన నివాళులు



రాయల్ జర్నలిజం (కాకుమాను) జాతిపిత, స్వాతంత్ర సమరయోధుడు మహాత్మా గాంధీ 77వ వర్ధంతి సందర్భంగా గురువారం ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక మండల కేంద్రం కాకుమాను తహసీల్దార్ కార్యాలయం లో తహసిల్దార్ బి వెంకట స్వామి, కార్యాలయ సిబ్బంది మహాత్ముని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ బి వెంకట స్వామి మాట్లాడుతూ మహాత్మ గాంధీ జీవన విధానం, వాణి భావజాలం ప్రపంచ దేశాలు ఆదర్శంగా తీసుకోవడం ఘన నీయమని. సత్యం, అహింస, సత్యాగ్రహం స్ఫూర్తిగా తీసుకొని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు పాల్గొన్నారు.

# ఎస్.కోట సబ్ జైలును ఆకస్మికంగా తనిఖీ చేసిన న్యాయ సేవా సంస్థ కార్యదర్శి





**ఎస్.కోట,** విజయనగరం జిల్లా జడ్జి బి సాయి కళ్యాణ చక్రవర్తిఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి టీ.వీ రాజేష్ కుమార్ శృం గవరపుకోట ఉపకారాగారాన్ని మరియు ఉపకారాగారంలో కొనసాగుతున్న జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్ ను గురువారం ఆకస్మిత తనిఖీ చేయడం జరిగింది. ఈ ఆకస్మిక తనిఖీలో భాగంగా సిబ్బంది నిర్వహించే విధులు, ఖైదీలకు కల్పిస్తున్న సదుపాయాలు, పరిసరాల పరిశుభ్రత మరియు ఖైదీలకు అందజేయాల్సిన ఉచిత న్యాయ సేవలు అంశాలను గురించి ఆరా తీయడం జరిగింది. జై లేగలేడి క్లినిక్స్ నిర్వహిస్తున్న విధులను పర్యవేక్షించారు. న్యాయవాదులు మరియు పేరా లీగల్ వాలంటీర్లను నిర్వహిస్తున్న విధులను గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, న్యాయవాదిని నియమించుకునే ఆర్థిక స్థోమత లేని ఖైదీలకు ప్రభుత్వం తరపున ఉచితంగా న్యాయవాదిని నియమించడం జరుగుతుందన్నారు. దీనికి సంబంధించిన వివరాలను సబ్జైల్ సూపరెంటెంట్ ద్వారా గాని లేదా జైలు సందర్శక న్యాయవాదికి గాని ఒక దరఖాస్తును అందజేయడం ద్వారా ఖైదీలకు ఉచితంగా న్యాయవాదులను నియమించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు.

# మహాత్ముని బాట స్ఫూర్తిదాయకం

## ఎస్టీ కమీషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు




**విజయనగరం:**అహింసా మార్గంతో దేశ స్వాతంత్ర్య సాధనలో మహాత్మ గాంధీ పోరాటం స్ఫూర్తి దాయకమని రాష్ట్ర ఎస్టీ కమీషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు అన్నారు. మహాత్ముని వర్ధంతి సందర్భంగా విజయనగరం లోని క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ డివిజి శంకరరావు మాట్లాడుతూ.. మహాత్ముని ప్రస్తావన లేకుండా భారత దేశ చరిత్ర లేదన్నారు. చంపారన్ ఉద్యమం మొదలు కొని స్వాతంత్ర్య సాధన వరకు శాంతి మార్గంలో ఆయన చేసిన పోరాటం ఉద్యమ చరిత్ర లో నూతన అధ్యాయమని శంకరరావు పేర్కొన్నారు. ఖద్దరుకు ఆయన ఇచ్చిన ప్రాధాన్యత ను తెలుసుకుని చేనేతను ప్రోత్సహించాల్సివుందన్నారు.ఆయన చూపిన మార్గాన్ని అనుసరించడమే నిజమైన నివాళిగా పేర్కొన్నారు.

రాయల్ జర్నలిజం
ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNLISAM
RNI : APBIL/2023/86665

# టెన్త్ విద్యార్థులకు గుడ్‌న్యూస్..



హైదరాబాద్: తెలంగాణ గవర్నమెంట్ స్కూళ్లలో స్పెషల్ క్లాసులకు హాజరయ్యే టెన్త్ స్టూడెంట్స్‌కు ఈవెనింగ్ స్నాక్స్ అందించాలని రేవంత్ ప్రభుత్వం నిర్ణయించింది. ఫిబ్రవరి 1 నుంచి మార్చి 20 వరకు దీనిని అమలు చేయనున్నారు. ఒక్కో స్టూడెంట్‌కు రోజుకూ రూ.15 చొప్పున ఖర్చు చేసి స్నాక్స్ అందించనున్నారు. అందుకు సంబంధించిన మెనూ కూడా విడుదల చేశారు. తెలంగాణలోని ప్రభుత్వ స్కూళ్లలో చదివే టెన్త్ విద్యార్థులకు రేవంత్ సర్కార్ గుడ్‌న్యూస్ చెప్పింది. స్కూళ్లలో స్పెషల్ క్లాసులకు హాజరయ్యే టెన్త్ విద్యార్థులకు సాయంత్రం స్నాక్స్ ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. ఫిబ్రవరి 1 నుంచి మార్చి 20వ తేదీ వరకు ఈ స్నాక్స్ అందించనున్నారు. అందుకు సబంధించిన మెనూ కూడా డిసైడ్ చేశారు. సాయంత్రం వేళల్లో ఉడకబెట్టిన పెసర్లు, బొబ్బర్లు, మిల్లెట్ బిస్కెట్లు, పల్లి పట్టీ, శనగలు, ఆనియన్ పకోడీ అందించాలని ప్రభుత్వం విద్యాశాఖను ఆదేశించింది. ఈ స్నాక్స్ పథకం కింద ఒక్కో స్టూడెంట్‌కు రోజుకు రూ.15 చొప్పున ఖర్చు చేయనున్నారు.

మార్చి 21 నుంచి టెన్త్ పరీక్షలు..

తెలంగాణ టెన్త్ పరీక్షలు మార్చి 21 నుంచి ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే ఎస్ఎస్‌సీ బోర్డు పరీక్షల షెడ్యూల్‌ను విడుదల చేసింది. మార్చి 21 నుంచి ఏప్రిల్ 2 వరకు పదో తరగతి పరీక్షలు నిర్వహించనుంది. ఆయా తేదీల్లో ప్రతి రోజూ ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఎగ్జామ్స్ నిర్వహించనుంది. అయితే.. ఈ పరీక్షలకు సంబంధించిన హాల్‌టికెట్లు ఫిబ్రవరి చివరి వారంలో లేదా మార్చి మ్నొదటి వారంలో అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉండన్నాయి. రెగ్యులర్, ప్రైవేట్, ఒకేషనల్, ఓఎస్ఎస్‌సీ విద్యార్థుల కోసం విద్యాశాఖ అధికారులు అదే రోజు హాల్‌టికెట్లు రిలీజ్ చేయనున్నారు.తెలంగాణ ఎస్ఎస్‌సీ బోర్డు విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం చూసినట్లయితే.. మార్చి 21వ తేదీన ఫస్ట్ లాంగ్వేజ్ పరీక్ష జరగనుంది. ర్చి 22వ తేదీన సెకండ్ లాంగ్వేజ్, మార్చి 24న ఆంగ్లం, మార్చి 26న మ్యాథ్స్, మార్చి 28వ తేదీన ఫిజిక్స్, మార్చి 29న బయాలజీ, ఏప్రిల్ 2న సోషల్ స్టడీస్ ఎగ్జామ్స్ నిర్వహించనున్నారు. అలాగే.. ఏప్రిల్ 3న ఒకేషనల్ కోర్సు పేపర్-1 లాంగ్వేజ్ ఎగ్జామ్, ఏప్రిల్ 4న ఒకేషనల్ కోర్సు పేపర్-2 లాంగ్వేజ్ ఎగ్జామ్ నిర్వహించనున్నారు. అందుకు సంబంధించి తెలంగాణ విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# జేఈఈ మెయిన్ ఏప్రిల్ సెషన్ దరఖాస్తులు ప్రారంభం..




హైదరాబాద్,: జేఈఈ మెయిన్ 2025 తొలి విడత ఆన్‌లైన్ పరీక్షలు నేటితో ముగియనున్నాయి. జనవరి 22వ తేదీన ప్రారంభమైన ఈ పరీక్షలు రోజుకు రెండు సెషన్లలో ఆన్‌లైన్ విధానంలో మొత్తం 8 రోజుల పాటు దేశ వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో పేపర్ 1 పరీక్షలు బుధవారంతో ముగిశాయి. దాదాపు 14 లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నారు. ఇక చివరి పరీక్షను జనవరి 30వ తేదీన బీఆర్క్, బీ ప్లానింగ్ సీట్ల కోసం పేపర్ 2 జరీక్ష జరుగుతుంది. వీటికి సంబంధించి రెస్పాన్స్ షీట్, 'కీ'లను ఫిబ్రవరి 1 లేదా 2వ తేదీన ఎన్‌టీఏ విడుదల చేయనుంది. ఈ పరీక్షలు ముగిశాక జేఈఈ మెయిన్ 2025 మలి విడత పరీక్షలకు జనవరి 31 (శుక్రవారం) నుంచి అంటే రేపట్నుంచి దరఖాస్తు ప్రక్రియ మొదలు కానుంది. విద్యార్థులు ఫిబ్రవరి 24వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. పరీక్షలు ఏప్రిల్ 1 నుంచి 8 వరకు ప్రతి రోజు రెండు షిఫ్టులలో ఆన్‌లైన్‌లో నిర్వహిస్తారు. ఈ మేరకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) ప్రకటన విడుదల చేసింది.బుధవారం నిర్వహించిన జేఈఈ మెయిన్ మొదటి షిఫ్ట్ పరీక్ష కాస్త సులువుగా ఉన్నట్లు విద్యార్థులు తెలిపారు. ఫిజిక్స్‌లో గడిచిన నాలుగు రోజుల్లో నిర్వహించిన పరీక్షల్లో అడిగిన ప్రశ్నలే ఎక్కువగా వచ్చినట్లు నిపుణులు చెబుతున్నారు. ఈ సబ్జెక్ట్‌లో ఎక్కువ ప్రశ్నలు ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం సిలబస్ నుంచే వచ్చాయి. ఇక మ్యాథమెటిక్స్ కాస్త క్లిష్టతతో ఉందని, కెమిస్ట్రీ విభాగం సులభంగా ఉందని విద్యార్థులు చెబుతున్నారు. ఇక రెండో షిఫ్ట్‌లో ఫిజిక్స్ క్లిష్టంగా న్యుమరికల్ ఆధారిత ప్రశ్నలు వచ్చాయని, మ్యాథమెటిక్స్, కెమిస్ట్రీలో డైరెక్ట్ ప్రశ్నలు అడిగినట్లు విద్యార్థులు చెప్పారు. మొత్తం పది షిఫ్ట్‌లలో 25, 29 తేదీల్లో షిఫ్ట్ 1 పేపర్లు, 28వ తేదీ షిఫ్ట్ 2 పేపర్లు కఠినంగా ఉన్నట్లు నిపుణులు చెబుతున్నారు.జేఈఈ మెయిన్ రెండు విడతల్లో వచ్చిన ఉత్తమ స్కోర్ ఆధారంగా తుది ర్యాంకులు కేటాయిస్తారు. జేఈఈ మెయిన్‌లో కనీస మార్కులు సాధించిన తొలి 2.50 లక్షల మందిని జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష రాసేందుకు అనుమతిస్తారు. మే 18న జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష ఉంటుంది. జేఈఈ మెయిన్ ర్యాంకులతో ఎన్ఐటీలు, అడ్వాన్స్‌డ్ ర్యాంకులతో ఐఐటీల్లో సీట్లు పొందొచ్చు. కాగా జేఈఈ మెయిన్‌లో వచ్చిన ర్యాంకు ఆధారంగా దేశ వ్యాప్తంగా ఉన్న 31 ఎన్ఐటీల్లో బీఈ, బీటెక్ కోర్సుల్లో, జేఈఈ అడ్వాన్స్‌లో వచ్చిన ర్యాంకు ఆధారంగా మొత్తం 23 ఐఐటీలు, ట్రిపుల్‌ఐటీల్లో సీట్లు కేటాయిస్తారు.

# టేబుల్‌పై రూ.70 కోట్లు.. పావుగంటలో ఎంత లెక్కపెడితే అంత మీదే..!



అమరావతి : ఓ కంపెనీ తమ సంస్థలో పనిచేసే ఉద్యోగులకు బోనస్ ప్రకటించింది. సాధారణంగా ఈ డబ్బులను వారి ఖాతాల్లో జమచేయడం లేదా నగదు రూపంలో ఇవ్వడం చేస్తుంది. కానీ, దీనికి భిన్నంగా ఆ సంస్థ ఆలోచించింది. ఓ టేబుల్ మీద ఆ డబ్బును ఉంచి.. కొంత సమయంలోగా ఎంత లెక్కబెడతారో అంతా తీసుకోవచ్చని కండిషన్ పెట్టింది. కానీ, అందరూ గంపగుత్తగా వచ్చి పడిపోవద్దని టీమ్‌కి ఇద్దరు మాత్రమే రావాలని సూచించడం గమనార్హం.టేబుల్‌పై రూ.70 కోట్లు ఉంచి.. 15 నిమిషాల్లో ఎంత లెక్కపెడితే అంత మీదేనంటూ ఉద్యోగులకు ఓ కంపెనీ బంపరాఫర్ ఇచ్చింది. అయితే, 30 టీమ్‌లుగా విభజించి, ఒక్కో టీమ్ నుంచి ఇద్దరు మాత్రమే రావాలని కండిషన్ పెట్టింది. చైనాకు చెందిన క్రేన్ తయారీ కంపెనీ తన ఉద్యోగులకు బోనస్ ప్రకటించి.. ఆ మొత్తాన్ని టేబుల్ మీద ఉంచి తీసుకోడానికి పావుగంట సమయం ఇచ్చింది. ఆలోగా ఎంత లెక్కిస్తారో ఆ మొత్తం మీరే తీసుకోవచ్చని ప్రకటించింది. దీంతో ఉద్యోగులు టైబుల్‌పై ఉన్న డబ్బులను లెక్కిస్తోన్న ఈ వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది.వివరాల్లోకి వెళ్తే. చైనాకు చెందిన హెనన్ మైన్ క్రేన్ సంస్థ.. తమ సంస్థలోని ఉద్యోగులకు వార్షిక బోనస్ కింద 11 మిలియన్లు (అంటే మన కరెన్సీలో రూ.70 కోట్లు) ప్రకటించింది. ఆ డబ్బులను నేరుగా వారి చేతికి ఇవ్వడం లేదా బ్యాంకు ఖాతాల్లో జమచేయలేదు. ఆఫీసులోని 60 నుంచి 70 మీటర్ల పొడవున్న టేబుల్‌పై ఈ మొత్తాన్ని ఉంచింది. ఉద్యోగులను 30 బృందాలుగా విడదీసి.. ఒక్కో టీమ్ నుంచి ఇద్దరు మాత్రమే రావాలని సూచించింది. వచ్చినవారు 15 నిమిషాల్లో ఎంత లెక్కపెడతారో అంత ఈ టీమ్ తీసుకోవచ్చని సూచించింది.దీంతో ఉద్యోగులు తమకు ఇచ్చిన సమయంలో వీలైనంత ఎక్కువ డబ్బు లెక్కించడానికి ప్రయత్నించారు. ఓ ఉద్యోగి 15 నిమిషాల్లో 100,000 యువాన్లు (రూ.11.5 లక్షలు) లెక్కించాడు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నెటిజన్ల దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కొందరు సంస్థను పొగుడుతుంటే.. ఇంకొందరు మాత్రం విమర్శలు చేస్తున్నారు.'తమ కంపెనీలోనూ ఇలాగే జరిగిందని, అయితే, అక్కడ డబ్బులకు బదులు టన్నుల కొద్దీ పనిభారం ఇస్తున్నారు' అని ఓ నెటిజన్ కామెంట్ చేయగా.... 'నాకు కావాల్సింది ఇదే కానీ కంపెనీకి వేరే ప్రణాళికలు ఉన్నాయి' అని మరో నెటిజన్ జోక్ చేశాడు. అయితే, ఇలా పోటీపెట్టి గడువులోగా ఎంత లెక్కిస్తే అంత తీసుకోమని చెప్పడం కంటే నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు జమచేయాల్సిందని కొందరు.. ఇది వారిని అనుమానించడమేనని మరి కొందరు విమర్శలు గుప్పిస్తున్నారు.అయితే, హెనన్ క్రేన్ సంస్థ తన ఉద్యోగులకు ఇలా బోనస్ ఇవ్వడం ఇదే మొదటిసారి కాదు. 2023 జనవరిలోనూ ఇదే విధంగా తమ ఉద్యోగులకు రూ.70 కోట్ల బోనస్ ఇచ్చింది. అప్పుడు కూడా ఇదే మాదిరిగా ఆ సొమ్మును వారికి పంపిణీ చేయడం గమనార్హం.

# అమెరికాలో ఘోర ప్రమాదం.. గాల్లోనే ఆర్మీ హెలికాప్టర్‌ను ఢీకొట్టిన ప్రయాణికుల విమానం



అమరావతి : అగ్రరాజ్యం అమెరికాలో ఘోర ప్రమాదం సంభవించింది. రాజధాని వాషింగ్టన్ డీసీలో విమానాశ్రయం వద్ద ఆర్మీ హెలికాప్టర్‌ను ప్రయాణికులతో వస్తున్న ఓ విమానం ఢీకొట్టింది. ఈ ఘటన బుధవారం రాత్రి చోటుచేసుకోగా.. ప్రమాదంలో ఎంత మంది చనిపోయారనేది ఇంకా తెలియరాలేదు. చాపర్‌2ను ఢీకొట్టిన తర్వాత విమానం సమీనంలోని నదిలో కూలిపోయింది. దీంతో ప్రయాణికులు సురక్షితంగా ఉన్నారా? లేదంటే గాయాలతో బయటపడ్డారా? అనేది తెలియాల్సి ఉంది. ఘటనా స్థలిలో రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది.అమెరికాలో ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. రాజధాని వాషింగ్టన్ డీసీలో రోనాల్డ్ రీగన్ అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద సైనిక హెలికాప్టర్‌ను ప్రయాణికుల విమానం ఢీకొట్టింది. గాల్లో ఉండగానే ఈ ఘటన చోటుచేసుకుంది. దీంతో ఆ విమానం సమీపంలో ఉన్న పొటామక్ నదిలో కూలిపోయింది. ప్రమాద సమయానికి విమానంలో 65 మంది ప్రయాణికులు ఉన్నట్టు తెలుస్తోంది. అమెరికాకు చెందిన పీఎస్‌ఏ ఎయిర్‌లైన్స్ విమానం 5342.. కన్సాస్‌లోని విచిత నుంచి వస్తున్నట్టు అధికారులు తెలిపారు. ప్రమాదంలో మృతులు గురించి ఇంకా ఎటువంటి సమాచారం లేదు. విమానం కూలిపోయిన పొటామక్ నదిలో రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోందని వివరించారు.పీసీఏ ఎయిర్‌లైన్స్‌కు చెందిన 5342 విమానం.. గాల్లోనే సైన్యానికి చెందిన స్కిరోస్కీ హెచ్-60 హెలికాప్టర్‌ను బుధవారం రాత్రి ఢీకొట్టినట్టు అమెరికా ఫెడరల్ ఏవియేషన్ అధికారులు వెల్లడించారు. ఇది కన్సాస్ నుంచి వాషింగ్టన్‌లోనీ రీగన్ విమానాశ్రయానికి వస్తుండగా ప్రమాదం జరిగిందని, పొటామాక్ నదిలో కూలిపోయిందని తెలిపారు. రెస్క్యూ ఆపరేషన్‌లో పలు ఏజెన్సీలు పాల్గొన్నట్టు పోలీసులు పేర్కొన్నారు.ప్రమాదంలో ఎంతమంది చనిపోయారనేది తెలియాల్సి ఉందని వివరించారు.ప్రమాదంతో ఎమర్జెన్సీ విభాగం స్పందించి ఎయిర్‌పోర్టులో విమానాల రాకపోకలను నిలిపివేసినట్టు విమానాశ్రయ అధికారులు ప్రకటించారు. అటు, ఈ ఘటన గురించి పూర్తి సమాచారం కోసం ప్రయత్నిస్తున్నట్టు నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డు తెలిపింది. అయితే, ఈ విమానంలో పలువురు ప్రముఖులు ఉన్నట్టు తెలుస్తోంది. వీరంతా క్షేమర్ష ప్రమాదం నుంచి బయటపడ్డారా? లేదా? అనేది తెలియరాలేదు.పేరు వెల్లడించడానికి నిరాకరించిన ఓ అధికారి మాట్లాడుతూ... ఆర్మీ హెలికాప్టర్‌లో సైనికులు ఉన్నారో లేదో తెలియదని చెప్పారు. కానీ, సీనియర్ అధికారులు మాత్రం అందులో లేరని పేర్కొన్నారు. ఈ హెలికాప్టర్ వర్జీనియాలోని ఫోర్ట్ బెలివర్ బేస్‌కు చెందిందని అన్నారు. కాగా, విమాన ప్రమాదంలో పలువురు చనిపోయినట్టు తెలిసిందని టెక్సాస్ సేనేటర్ టెడ్ క్రూజ్ చెప్పారు. అయితే, సంఖ్య ఎంత అనేది మాత్రం ఆయన వెల్లడించలేదు. ప్రమాదం రాత్రివేళ జరగడంతో ప్రాణనష్టం అధికంగా ఉంటుందని పోలీస్ అధికారులు భావిస్తున్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పథకంపై అప్డేట్..



హైదరాబాద్: ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పారదర్శంగా అమలు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటుంది. అందులో భాగంగా పథకం అమలులో ఏఐ టెక్నాలజీని అమలు చేయాలని మంత్రి పొంగులేటి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రాజకీయ ప్రమేయం లేకుండా అర్హులకు మాత్రమే పథకాలు అందేలా ఏఐ టెక్నాలజీని వినియోగించాలని సూచించారు.జనవరి 26న రిపబ్లిక్ డే సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే. తొలి విడతలో నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇండ్లు మంజూరు చేయనున్నారు. ఈ నేపథ్యంలో పథకం అమలుపై రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక సూచనలు జారీ చేశారు. లబ్ధిదారుల ఎంపిక నుంచి ఇండ్ల నిర్మాణం పూర్తయ్యే వరకు ఎలాంటి అక్రమాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అందుకు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగించుకోవాలని సూచించారు. సెక్రటేరియట్‌లోని తన కార్యాలయంలో బుధవారం (జనవరి 29) గృహ నిర్మాణ శాఖ ఉన్నతాధికారులతో పొంగులేటి సమీక్ష నిర్వహించారు.తమ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతోందని చెప్పారు. ఈ పథకం అమలులో ఎలాంటి అవినీతి, అక్రమాలకు తావు లేకుండా చూడాలన్నారు. అందుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ముఖ్యంగా పథకం టెక్నాలజీని వాడితే ఎటువంటి రాజకీయ ప్రమేయానికి, ఇతర ప్రభావాలకు ఆస్కారం ఉండదని చెప్పారు. పథకాన్ని పారదర్శంకా అర్హులకే అందించేందుకు ఇప్పటికే ఇందిరమ్మ యాప్ ద్వారా సర్వేను నిర్వహించినట్లు చెప్పారు. యాప్‌లోని వివరాలను క్లౌడ్ ఆధారిత ఏఐ టెక్నాలజీతో సరిపోల్చాలన్నారు. దీని ద్వారానే అర్హులను గుర్తించాలని సూచించారు. తొలి విడతగా ఖాళీ స్థలాలున్న 72 వేల మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేసినట్లు తెలిపారు.ఈ ఇండ్ల నిర్మాణాలను లబ్ధిదారులు వెంటనే ప్రారంభించేందుకు అవసరమైన చర్యలను అధికారులు చేపట్టాలన్నారు. ఇండ్లు నిర్మంచుకునే లబ్ధిదారులకు నాలుగు దశల్లో చెల్లింపులు చేయనున్నట్లు తెలిపారు. చెల్లింపుల్లో ఎటువంటి జాప్యం జరగకుండా చూడాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడి నుంచైనా రోజువారీగా ఇండ్ల నిర్మాణ పురోగతిని పర్యవేక్షించేలా కృతిమ మేధ (ఋూ×%) ట్నెకాలజీని వినియోగించుకోవాలని అధికారులకు మంత్రి పొంగులేటి సూచించారు. కాగా, ఇందిరమ్మ ఇండ్లు మహిళల పేరుతోనే మంజూరు చేయనున్నారు. ఇప్పటికే అర్హులైన లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. త్వరలోనే లబ్ధిదారులను ఎంపిక చేసి ఇండ్లు మంజూరు చేయనున్నారు. పునాది నిర్మాణం పూర్తి కాగానే రూ. లక్ష, ఇంటి నిర్మాణం లెంటల్ లెవల్‌కు చేరగానే మరో రూ.1.25 లక్షలు, స్లాబు పూర్తైన తర్వాత మరో రూ. 1.75 లక్షలు, గృహప్రవేశం సమయంలో మిగిలిన లక్ష ఇలా రూ.5 లక్షలు ప్రభుత్వం లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయనుంది.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# ఏపీకి కేంద్రం అదిరిపోయే న్యూస్..! ప్రతీ ఊరికీ ఊరట..!



అమరావతి : ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్నీ శుభవార్తలే అందుతున్నాయి. ఇప్పటికే దశాబ్దాలుగా పేరుకుపోయిన పలు సమస్యల పరిష్కారంతో పాటు విభజన హామీల్ని కూడా అమలు చేస్తున్న కేంద్రం.. తాజాగా ఇదే క్రమంలో మరో కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా రైల్వే శాఖ చేపడుతున్న పనుల్లో భాగంగా ఏపీలోనూ దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న ఓ ప్రధాన సమస్యకు పరిష్కారం చూపించేందుకు సిద్దమైంది. ఈ మేరకు క్షేత్రస్ధాయిలో అధికారులు రంగంలోకి దిగారు.రాష్ట్రంలోని వివిధ పట్టణాలు, నగరాలతో పాటు చిన్న చిన్న గ్రామాలకు సైతం దశాబ్దాలుగా రైల్వే గేట్లు, లెవెల్ క్రాసింగ్స్ సమస్య ఉంది. వీటి వల్ల రైల్వేకు ఎన్నో ఏళ్లుగా అదనంగా సిబ్బంది కేటాయింపులతో పాటు స్థానికంగా వాహనదారులకు ట్రాఫిక్ సమస్యలు పెరిగిపోతున్నాయి. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా రైల్వేశాఖ చేపడుతున్న సంస్కరణల్లో భాగంగా ఇలాంటి రైల్వే గేట్లను తొలగించి వాటి స్ధానంలో వంతెనలు నిర్మించాలని నిర్ణయించారు. ఈ మేరకు బడ్జెట్ కేటాయింపులు కూడా చేశారు.2027 నాటికి దేశవ్యాప్తంగా రైల్వే గేట్లను పూర్తిగా తొలగించాలని భావిస్తున్న కేంద్రం వాటి స్ధానంలో రైల్వే ఓవర్ బ్రిడ్జిలు, అండర్ బ్రిడ్జులను నిర్మించేందుకు సిద్ధమవుతోంది. ఇందుకోసం ఏపీలోనూ భారీ సంఖ్యలో ఉన్న రైల్వే గేట్లపై సర్వే నిర్వహిస్తోంది. ఇందులో రాష్ట్రంలో మొత్తం 390 రైల్వే గేట్లు ఉన్నట్లు తేల్చారు.వీటిలో 100గేట్లను ఇప్పటికే సర్వే చేసేసిన అధికారులు మరికొన్ని రోజుల్లో మిగిలిన గేట్లను కూడా పరిశీలించి ప్రతిపాదనలు ఇస్తారు. వీటి ఆధారంగా నిధులు కేటాయించి రైల్వే గేట్ల స్ధానంలో వంతెనలు నిర్మించనున్నారు. దీని వల్ల దశాబ్దాలుగా జనం ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యలు తీరడంతో పాటు ప్రజలకు భారీగా సమయం కూడా ఆదా కాబోతోంది.

# ఇంటర్ ఫస్టియర్ పబ్లిక్ పరీక్షల రద్దుపై ఇంటర్ బోర్డు యూటర్న్.. ఇక రద్దు లేనట్లే!



అమరావతి : రాష్ట్రంలోని ఇంటర్మీడియట్ విద్యలో ప్రతిపాదిత సంస్కరణలపై వచ్చిన సూచనల మేరకు ఇంటర్ ఫస్ట్ ఇయర్ పబ్లిక్ పరీక్షలు రద్దు చేయాలని ఇంటర్ బోర్డు నిర్ణయించిన సంగతి తెలిసిందే. అయితే ఈ విధానం వచ్చే ఏడాది నుంచి అమలు చేయనున్నట్లు ఇంటర్ బోర్డు గతంలో పలుమార్లు చెప్పింది. అయితే ఈ నిర్ణయంపై ఇంటర్ బోర్డు యూటర్న్ తీసుకున్నట్లు తెలుస్తుంది. జాతీయ విద్య పరిశోధన, శిక్షణ మండలి (ఎన్‌సీఈఆర్టీ) సిలబస్ అమలు, పరీక్షల నిర్వహణ, అంతర్గత మార్కుల విధానం లాంటి పలు ప్రతిపాదనలను ఇటీవల ఇంటర్మీడియట్ విద్యామండలి ప్రకటించింది.దీనిలో భాగంగా ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలకు బదులుగా అంతర్గత పరీక్షల విధానం అమలు చేయానలి ఇంటర్ బోర్డు భావించింది. ఈ ప్రతిపాదనలపై జనవరి 26 వరకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించింది. ఈ సూచనల మేరకు ఇంటర్మీడియట్ మొదటి ఏడాది విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు యథాతథంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది.పరీక్షలు నిర్వహించకపోతే విద్యార్థులు చదువుపై దృష్టిపెట్టరని, దీంతో విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు తగ్గిపోతాయని లాంటి పలు సూచనలు వచ్చాయి. ఈ సూచనల మేరకు ఇంటర్ బోర్డు అంతర్గత మార్కుల విధానం ప్రతిపాదనలను విరమించుకోనుంది. ఎన్‌సీఈఆర్టీ సిలబస్ అమలు చేస్తూ ప్రస్తుతం ఉన్న విధానంలోనే ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు నిర్వహించాలని ఇంటర్ బోర్డు భావిస్తుంది. గణితంలో గతంలో మాదిరి ఏ, బీ పేపర్లు ఉండవు. రెండింటిని కలిపి ఒకే పేపర్‌గా ఇస్తారు. వృక్ష, జంతు శాస్త్రాలు కలిపి జీవశాస్త్రంగా ఒకే పేపర్ ఉంటుంది. రెండు భాష సబ్జెక్టుల్లో ఆంగ్లం తప్పనిసరిగా ఉంటుంది. మరో భాష సబ్జెక్టును విద్యార్థులు ఐచ్ఛికంగా ఎంపిక చేసుకోవచ్చు. వీటన్నింటిపై త్వరలో ఇంటర్మీడియట్ విద్యా మండలి సమావేశం నిర్వహించి తీర్మానాలు చేయనుంది. కాగా ఈ ఏడాది మార్చి 1వ తేదీ నుంచి 19వ తేదీ వరకు ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు, అలాగే మార్చి 3వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ఇంటర్ రెండో సంవత్సరం పరీక్షలు నిర్వహించనున్న సంగతి తెలిసిందే.

# రెక్కలు విరిచేస్తున్న కూటమి? అయినా జగన్ మౌనం వెనుక?



అమరావతి :ఏపీలో వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నంతకాలం వైఎస్ జగన్ కు అత్యంత సన్నిహిత నేతలుగా పేరున్న విజయసాయిరెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై కూటమి ప్రభుత్వం కొరడా ఝుళిపించింది. విజయసాయిరెడ్డిని పైకి చెప్పకుండానే బీజేపీ ద్వారా ఒత్తిడి తెచ్చి ఎంపీ పదవికి రాజీనామాతో పాటు ఏకంగా రాజకీయాలకే దూరం చేసేసిన కూటమి.. ఇప్పుడు మరో నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని సైతం వేటాడుతోంది. అయితే ఇంత జరుగుతున్నా అధినేత జగన్ మౌనం ఇప్పుడు పార్టీ శ్రేణుల్ని కలచివేస్తోంది.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెడ్ బుక్ అమలు కోసం దాన్ని కనిపెట్టిన నారా లోకేష్ పై తీవ్ర ఒత్తిడి ఉంది. అలాగని దాన్ని బహిరంగంగా అమలు చేయడం మొదలుపెడితే కొత్త సమస్యలు తప్పవు. దీంతో తాము చేయాల్సిన పనుల్ని మిత్రపక్షాలైన బీజేపీ, జనసేన ద్వారా చేయించేందుకు సీఎం చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగానే వైసీపీకి తాజాగా రెండు పెద్ద ఎదురుదెబ్బలు తగిలాయి. వీటిలో జగన్ కు ఆప్తులైన ఇద్దరు నేతలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు.ముఖ్యంగా జగన్ తర్వాత పార్టీలో నంబర్ టూ స్థానం కోసం పోటీ పడే నేతల్లో ముందుండే విజయసాయిరెడ్డి ఏకంగా రాజకీయాలకు గుడ్ బై చెప్పి వెళ్లిపోయారు. ఇప్పుడు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని అటవీ భూముల కబ్జా కేసులో పవన్ కళ్యాణ్ వెంటాడుతున్నారు. దీంతో పెద్దిరెడ్డిపై కొరడా ఝుళిపించడం ఖాయంగా కనిపిస్తోంది. ఇప్పటికే ప్రభుత్వం పెద్దిరెడ్డి భూముల అక్రమణలపై విచారణ కమిటీ వేసింది. దీని రిపోర్ట్ రాగానే చర్యలు తీసుకోవడం ఖాయం.అయితే తనకు కీలకమైన ఇద్దరు నేతల్ని కూటమి ప్రభుత్వం టార్గెట్ చేసినా, అందులో ఒకరిని ఇప్పటికే రాజకీయాలకే దూరం చేసేసినా జగన్ మాత్రం విదేశాల్లో మౌనంగా గడిపేస్తున్నారు. ఇప్పటివరకూ ఈ రెండు వ్యవహారాలపై ఒక్క ప్రకటన కూడా చేయలేదు. వారికి మద్దతుగా ఒక్క మాటా మాట్లాడటం లేదు. జగన్ కు ఇంత సన్నిహితంగా నేతల పరిస్థితే ఇలా ఉంటే తమ పరిస్థితి ఏంటన్న భావన సగటు వైసీపీ కార్యకర్తలో కనిపిస్తోంది. దీంతో క్షేత్రస్ధాయిలో పోరాటాలకు జగన్ ఇచ్చిన పిలుపుకు సైతం స్పందించే వారు కరువవుతున్నారు. గతంలో మంత్రులుగా ఉన్న వారు, సలహాదారులుగా ఉన్న వారు, వైసీపీ ప్రాంతీయ ఇన్ ఛార్జ్ లుకా పనిచేసిన వారూ మౌనాన్నే ఆశ్రయిస్తున్నారు. బీజేపీ భయమే వీరందరినీ వెంటాడుతున్నట్లు అర్ధమవుతోంది.

# విజయవాడ, విశాఖ మెట్రోపై బిగ్ అప్‌డేట్.. ఎగిరి గంతేసే వార్త..



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విజయవాడ, విశాఖపట్నం మెట్రో రైలు ప్రాజెక్టులను వేగవంతం చేస్తోంది. విజయవాడలో 101 ఎకరాలు, విశాఖలో 98 ఎకరాలు కలిపి మొత్తం 199 ఎకరాల భూసేకరణకు కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. రెండు నగరాల్లో తొలిదశ పనులకు రూ.11,009 కోట్లు అవసరమని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే డీపీఆర్‌లను కేంద్రానికి ఆమోదం కోసం పంపిన రాష్ట్ర ప్రభుత్వం, 100% నిధులు ఇవ్వాలని కేంద్రానికి సీఎం చంద్రబాబు లేఖ రాశారు.

మెట్రో ప్రాజెక్టుల ప్రగతి : విజయవాడలో 66 కి.మీ, విశాఖపట్నంలో 76.9 కి.మీ పొడవునా డబుల్ డెక్కర్ మెట్రో సిస్టంకు ఆమోదం లభించింది. ఈ ప్రాజెక్టులకు సంబంధించిన డీపీఆర్‌లను కేంద్రానికి సమర్పించారు. 2017లో ఆమోదించిన పాలసీ నిబంధనల ప్రకారం, మెట్రో రైలు ప్రాజెక్టు నిధుల వ్యవస్థపై సీఎం చంద్రబాబు చర్చించారు. రాష్ట్రాల్లో మెట్రో రైలు ప్రాజెక్టులకు 100% కేంద్రం నిధులు ఇవ్వాలని కోరారు. కోల్‌కతా మెట్రో రైలు ప్రాజెక్టును కూడా రూ.8,565 కోట్లతో అదే పద్ధతుల్లో చేపట్టారని ఆయన గుర్తుచేశారు.

డబుల్ డెక్కర్ విధానం : విజయవాడ, విశాఖపట్నం నగరాల్లో డబుల్ డెక్కర్ విధానంలో మెట్రో రైలు నిర్మాణం చేపట్టనున్నారు. జాతీయ రహదారులపై కింద రోడ్డుకు 10 మీటర్ల ఎత్తులో ఫ్లైఓవర్, దాని పై మరో 8 మీటర్ల ఎత్తులో మెట్రో ట్రాక్ నిర్మించనున్నారు. ఈ విధానం పలు నగరాల్లో విజయవంతంగా అమలులో ఉంది.

భవిష్యత్తు ప్రణాళికలు : రాష్ట్ర ప్రభుత్వం మెట్రో రైలు ప్రాజెక్టులను రెండు దశల్లో చేపట్టాలని భావిస్తోంది. విజయవాడలో పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి గన్నవరం ఎయిర్‌పోర్టు వరకు మొదటి దశలో పనులు ప్రారంభించనున్నారు. రెండో దశలో అమరావతిలో మెట్రో పనులు చేపట్టాలని యోచిస్తున్నారు. ఫేజ్-1 కోసం రూ.11,400 కోట్లు, ఫేజ్-2 కోసం రూ.14,000 కోట్లు అవసరమని అంచనా. ఈ ప్రాజెక్టుల ద్వారా నగరాల ట్రాఫిక్ సమస్యలు తగ్గి, ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి. రానున్న నాలుగేళ్లలో మెట్రో రైలు ప్రాజెక్టు అమలులోకి రావాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు.

# ఏపీలో పేదలకు మరో శుభవార్త.. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగక్కర్లేదు, ఇకపై ఒక్క అప్లికేషన్‌తో ఈజీగా!




అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల క్రమబద్దీకరణపై ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ఈ పథకానికి సంబంధించి విధివిధానాలు ఖరారు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం 2025 పేరుతో భూముల క్రమబద్ధీకరణ చేపడతారు.. ఈ మేరకు గతంలో జారీ చేసిన ఉత్తర్వులన్నింటిని పక్కన పెడుతూ జీవో నెంబర్ 30ని జారీ చేశారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్‌లో అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల ఆక్రమణల క్రమబద్దీకరణపై కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం 2025 పేరుతో భూముల క్రమబద్ధీకరణకు సంబంధించిన మార్గదర్శకాలకు సంబంధించి జీవో నెంబర్ 30ని జారీ చేసింది. ఈ నిర్ణయానికి గత కేబినెట్‌లో ఆమోదం తెలపగా.. దానికి అనుగుణంగా రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పి సిసోడియా ఉత్తర్వులు జారీ చేశారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల్ని క్రమబద్ధీకరిస్తారు. ఈ క్రమబద్ధీకరణ పట్టాలను మహిళల పేర్లపైనే జారీచేస్తామని ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు ప్రభుత్వం జారీ చేసిన జీవోలో అంశాలు ఇలా ఉన్నాయి.రాష్ట్ర ప్రభుత్వం 2019 అక్టోబరు 15ను కటాఫ్ డేట్‌గా తీసుకుంది.. ఆ తేదీ కంటే ముందు ఆక్రమించినవారికే నిబంధనలు అనుసరించి భూముల్ని క్రమబద్ధీకరిస్తారు. 150 గజాల వరకు ఉచితంగా క్రమబద్ధీకరణ చేస్తారు.. కాకపోతే లబ్ధిదారుల కుటుంబసభ్యులు ఐటీ చెల్లింపుదారై ఉండకూడదు. నాలుగు చక్రాలు వాహనం ఉంటే అనర్హులు.. కాకపోతే వ్యవసాయ పనులకు ఉపయోగించే ట్రాక్టర్లు, టాక్సీ, ఆటోలకు మాత్రం మినహాయింపు ఇచ్చారు. క్రమబద్ధీకరణకు సంబంధించి.. లబ్ధిదారులకు పట్టా, కన్వేయన్స్ డీడ్ అందజేసిన రెండేళ్ల తర్వాత యాజమాన్య హక్కులు లభిస్తాయని ప్రభుత్వం తెలిపింది.ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం.. 150 గజాల నిర్మాణానికి జరిగే రిజిస్ట్రేషన్‌కు ఫీజు చెల్లించక్కర్లేదు. 151-300, 301-450, 451 గజాలకు పైన ఇంటి నిర్మాణాన్ని బట్టి.. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేదలు, ఎగువున ఉన్నవారి రిజిస్ట్రేషన్ బేసిక్ విలువలో, రిజిస్ట్రేషన్ ఫీజులో చెల్లించాల్సిన వివరాలను కూడా ప్రస్తావించారు. లే అవుట్ స్థలాలు, కాలువలు, నదీ ప్రవాహ గట్లు, మాస్టర్ ప్లాన్, జోనల్ ప్లాన్‌లో నిర్దేశిత స్థలాలు, జలవనరులకు సంబంధించిన స్థలాల్లో క్రమబద్ధీకరణ చేయరు. అలాగే ఖాళీ స్థలాలు, వాటిలో తాత్కాలిక ఇళ్లు కట్టుకున్నా క్రమబద్ధీకరణకు అనర్హులని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.'రాష్ట్రవ్యాప్తంగా గరిష్ఠంగా గ్రామాల్లో నెలకు 10,000, పట్టణాల్లో నెలకు రూ.14,000 ఆదాయం ఉన్నవారు దీనికి అర్హులు. నెలకు రూ.300లోగా విద్యుత్తు ఛార్జీల చెల్లింపు ఉండాలి. మెట్ట, మాగాణి కింద కలిపి 10 ఎకరాలకు మించకూడదు. ఆర్‌సీసీ రూఫ్/ఆస్‌బెస్టాస్ రూఫ్‌ను ఇటుక గోడలతో నిర్మించి ఉండాలి. క్రమబద్ధీకరణకు రిజిస్టర్డ్ డాక్యుమెంట్, ఆస్తిపన్ను చెల్లింపు, విద్యుత్తు బిల్లు, వాటర్ బిల్లులను పరిగణనలోకి తీసుకుంటారు'అని ప్రభుత్వం జీవోలో పేర్కొంది.ఈ క్రమబద్ధీకరణకు కొత్త దరఖాస్తులను డిసెంబరు 31వ తేదీ వరకు గ్రామ,వార్డు సచివాలయాల్లో తీసుకుంటారని ప్రభుత్వం తెలిపింది. 'ఇప్పటికే స్వీకరించి, పెండింగులో ఉన్న దరఖాస్తులనూ పరిగణనలోనికి తీసుకుంటారు. రాష్ట్రవ్యాప్తంగా తహసీల్దార్ల పర్యవేక్షణలో గ్రామ,వార్డు సిబ్బంది ఆక్రమణలు జరిగిన ప్రాంతాలు పరిశీస్తారు. అనంతరం అర్హత కలిగిన లబ్ధిదారుల జాబితాను గ్రామ,వార్డు కార్యాలయాల్లో ప్రదర్శిస్తారు. ఒకవేళ అభ్యంతరాలు స్వీకరించి తహసీల్దార్లు తుది జాబితాను సబ్‌కలెక్టర్, ఆర్‌డీఓకు పంపిస్తారు. ఒకవేళ సబ్ డివిజన్ లెవెల్ అప్రూవల్ కమిటీ ప్రకటించిన అర్హుల జాబితాపై అభ్యంతరాలు ఉంటే జాయింట్ కలెక్టర్‌కు 30 రోజుల్లోగా అప్పీలు చేసుకోవచ్చు. అక్కడ జాయింట్ కలెక్టర్‌దే తుది నిర్ణయం.. అర్హుల జాబితా ఖరారైన తర్వాత ఆ వివరాలను తహసీల్దార్లు ఆ ప్రాంత సబ్-రిజిస్ట్రార్లు, జిల్లా రిజిస్ట్రార్లకు పంపాలి'అని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఎంతోమంది పేదలకు లబ్ధి చేకూరనుంది.. అలాగే ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఈజీగా క్రమబద్ధీకరణ చేసుకునేందుకు అవకాశం దక్కింది.

# సాఫ్ట్‌వేర్ ఉద్యోగం నుంచి డీఎస్పీగా.. ఏపీ యువ అధికారిణి సక్సెస్ స్టోరీ




అమరావతి : తల్లిదండ్రులు ప్రతిరోజూ పడే కష్టం కళ్లారా చూశారు.. ఉన్నత చదువులు చదివి.. వారికి అండగా నిలవాలని భావించారు. కష్టపడి చదివారు.. సాఫ్ట్‌వేర్ ఉద్యోగం కూడా వచ్చింది. కానీ సివిల్స్ లక్ష్యం మాత్రం అలాగే ఉండిపోయింది.. ప్రజలకు ఏదో మేలు చేయాలని లక్ష్యంగా అడుగులు ముందుకు వేశారు. ఓవైపు ఉద్యోగం చేసుకుంటూనే గ్రూప్స్‌కు ప్రిపేర్ అయ్యారు. చివరికి అనుకున్నది సాధించి డీఎస్పీ అయ్యారు. యువ డీఎస్పీ హేమలత సక్సెస్ స్టోరీ ఇదే..సాఫ్ట్‌వేర్ ఉద్యోగం అంటే లక్షల్లో ప్యాకేజ్ ఉంటుంది.. వారానికి ఐదు రోజులు పని.. రెండు రోజులు ఫుల్ ఎంజాయ్‌మెంట్.. కాస్త లగ్జరీ లైఫ్ ఉంటుందనే చెప్పాలి. కానీ ఆ యువతి మాత్రం సాఫ్ట్‌వేర్ ఉద్యోగం ఉంటే చాలు అనుకోలేదు.. జీవితంలో ఉన్నతస్థాయికి ఎదగాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఓవైపు ఐటీ ఉద్యోగం చేసుకుంటూనే మరోవైపు గ్రూప్స్‌కు ప్రిపేర్ అయ్యారు.. చివరికి అనుకున్నది సాధించారు. మొన్నటి వరకు ల్యాప్‌టాప్ ముందు బిజీగా గడిపేవారు.. ఇప్పుడు లాఠీ పట్టి లా అండ్ ఆర్డర్ కంట్రోల్ చేసే పనిలో ఉన్నారు. ఇది ఆంధ్రప్రదేశ్‌కు చెందిన యువ డీఎస్పీ హేమలత సక్సెస్ స్టోరీ.అన్నమయ్య జిల్లా మదనపల్లిలో మర్రిపాటి హరికృష్ణ, లక్ష్మి దంపతులు నివాసం ఉంటున్నారు. ఈ దంపతులకు ఇద్దరు కుమార్తెలు.. పెద్ద కుమార్తె హేమలత. హరికృష్ణ స్థానికంగా ఓ ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ నిర్వహిస్తున్నారు.హేమలత పదో తరగతి వరకు మదనపల్లిలో చదివారు.. అనంతరం ఇంటర్మీడియట్ తిరుపతిలో.. మదనపల్లి ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ ఈసీఈను 2017లో పూర్తి చేశారు. హేమలత బీటెక్ పూర్తి చేయగానే బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం వచ్చింది. అప్పటి నుంచి ఆ ఉద్యోగం చేసుకుంటూ ఉన్నారు.హేమలత తండ్రి హరికృష్ణ ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ నిర్వహిస్తూ పిల్లల్ని కష్టపడి చదివించారు. ఎంతవరకు చదివినా చదివిస్తాను అని ఇద్దరు కుమార్తెలకు చెప్పారు. మంచి ఉద్యోగం సాధించి జీవితంలో 'మీ' కాళ్లపై 'మీరు' నిలబడండి అని చెప్పారు. తండ్రి చెప్పిన మాటలతో హేమలత స్ఫూర్తిని పొందారు. ఈ క్రమంలో హేమలత బీటెక్ చదువుతున్న సమయంలో బంధువుల్లో ఒకరు సివిల్స్ కోచింగ్ తీసుకుని ఐఆర్ఎస్‌కు అర్హత సాధించి ఉద్యోగంలో చేరారు. అప్పుడు హేమలత కూడా సివిల్స్ సాధించి ప్రభుత్వం ఉద్యోగం సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.సివిల్స్ లక్ష్యం గురించి హేమలత తండ్రికి వివరించారు.. ఆయన కూడా ఓకే అనడంతో హైదరబాద్ వెళ్లి సివిల్స్ కోచింగ్ తీసుకున్నారు. అప్పుడే బ్యాంకు, ఎస్ఎస్‌సీ పరీక్షలు రాయగా.. బ్యాంకు ప్రొబెషనరీ ఆఫీసరు పోస్ట్ కోసం ఇంటర్వ్యూ వరకు వెళ్లినా ఉద్యోగం రాలేదు. హేమలత మాత్రం ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే లక్ష్యాన్ని మాత్రం మర్చిపోలేదు. ఓవైపు తన సాఫ్ట్‌వేర్ ఉద్యోగం వర్క్ ఫ్రం హోమ్ చేసుకుంటూనే గ్రూప్-1 పరీక్షల కోసం కష్టపడ్డారు. శని, ఆదివారాల్లో సెలవులు ఉండటంతో ఆ రెండు రోజులు బుక్స్ చదివేవారు. 2018లో గ్రూప్-1 నోటిఫికేషన్ వచ్చింది.. 2019లో ప్రిలిమ్స్, 2020లో మెయిన్స్, 2022లో ఇంటర్వ్యూ పూర్తి చేసి డీఎస్పీగా ఉద్యోగం సాధించారు. 2022లో అనంతపురం పీటీసీ కాలేజీలో, గ్రైహౌండ్స్‌లో శిక్షణ తర్వాత ఆదోని డీఎస్పీగా మొదటి సారిగా బాధ్యతలు చేపట్టారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే డీఎస్పీగా ఉద్యోగంలో చేరానని.. వారి సమస్యల పరిష్కరిం చేందుకు తనవంతు ప్రయత్నం చేస్తానన్నారు.నేటి పోటీ ప్రపంచంలో యువతపై సోషల్ మీడియా ప్రభావం ఎక్కువగా ఉందంటున్నారు హేమలత. అనవసరంగా యాప్స్‌తో సమయాన్ని వేస్ట్ చేసుకుంటున్నారని.. తమ జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారన్నారు. సోషల్ మీడి యాను మంచి పనుల కోసం ఉపయోగించుకోవాలన్నారు.

# ఏపీ ప్రజలకు సూపర్ న్యూస్.. ఇక అర్ధరాత్రి 12 వరకు అనుమతి, మంత్రి కీలక ప్రకటన



అమరావతి : ఆంధ్రప్రదేశ్ హోటల్స్ అసోసియేషన్ సమావేశం కాకినాడలో జరిగింది. ఈ సమావేశంలో 26 జిల్లాల నుంచి హోటల్ ప్రతినిధులు పాల్గొన్నగా.. పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ హాజరయ్యారు. ఈ భేటీలో పలు అంశాలపై చర్చ జరిగింది. ఈ సమావేశంలో మంత్రి దుర్గేష్ ఓ తీపికబురు చెప్పారు. రాష్ట్రంలో అర్ధరాత్రి 12 గంటల వరకు హోటల్స్ తెరిచేలా త్వరలో నిర్ణయం తీసుకుంటామన్నారు. అంతేకాదు లిక్కర్ పాలసీలో లైసెన్స్ ఫీజు రూ.66 లక్షలు అనేది చాలా ఎక్కువని.. త్వరలో దానిని కూడా తగ్గిస్తామన్నారు .ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజలకు తీపికబురు చెప్పింది.. హోటల్స్‌కు సంబంధించిన కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా అర్ధరాత్రి 12 గంటల వరకు హోటళ్లు తెరిచే ఉంటాయని.. ఈ ప్రతిపాదనకు ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించినట్లు మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. హోటల్స్‌కు సంబంధించి త్వరలోనే మార్గదర్శకాలు విడుదల చేస్తామన్నారు. కాకినాడలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ హోటల్స్ అసోసియేషన్ (ఏపీహెచ్ఏ) కార్యనిర్వాహక కమిటీ సమావేశాల్లో మంత్రి ఈ ప్రకటన చేశారు.రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని పరిశ్రమలా తీసుకొస్తామన్నారు మంత్రి కందుల దుర్గేష్. రాష్ట్రంలో హోటళ్లకు విద్యుత్, ఇతర రాయితీలు ఇచ్చి ప్రోత్సహిస్తామని.. పర్యాటక అభివృద్ధికి, హోటళ్ల రంగానికి తమ ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ముందుకు సాగుతున్నామన్నారు. 'గత ప్రభుత్వంలా వ్యక్తిగత ప్రయోజనాల కోసం రాజప్రాసాదాలు కట్టుకునే ఉద్దేశం కూటమి ప్రభుత్వానికి లేదు. విశాఖపట్నం రుషికొండలో అద్భుతమైన రిసార్ట్ ద్వారా పర్యాటక శాఖకు ఆదాయం వచ్చేదని, దాన్ని కూలగొట్టి రాజభవనం కట్టడంతో పైసా ఆదాయం రావడం లేదు' అన్నారు.రాష్ట్రంలో పర్యాటకశాఖకు ఇండస్ట్రీ హోదా ఇస్తున్నామని మంత్రి దుర్గేష్ చెప్పారు. ఈ మేరకు పరిశ్రమలకి ఇచ్చే రాయితీలు అన్ని ఇస్తామని.. హోటల్ రంగం విషయంలో ప్రభుత్వం సానుకూలతతో ఉందన్నారు. రాష్ట్రంలో పర్యాటకరంగం అభివృద్ధి చెందాలంటే హోటల్ రంగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. హోటల్ యజమానుల సమస్యల్ని ప్రభుత్వం పరిష్కరిస్తుందని.. రాష్ట్రంలో రూ.1217 కోట్లతో హోటల్స్ రంగంలో పెట్టుబడులు కోసం పలువురు పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చారన్నారు మంత్రి.

మరోవైపు పర్యాటక రంగానికి సంబంధించి రెండు రోజుల క్రితం భారీగా పెట్టుబడులు వచ్చాయి. మంత్రి దుర్గేష్ రూ.1,217 కోట్ల విలువైన 8 పర్యాటక ప్రాజెక్టుల ఎంవోయూలపై సంతకాలు చేశారు. మొత్తం 2,567 ఉద్యోగాలు కల్పిస్తామని మంత్రి చెప్పారు. విశాఖ కేంద్రంగా క్రూయిజ్ హబ్ ఏర్పాటు చేస్తామని.. ఎంటర్టైన్మెంట్, టూరిజంకు రియల్ హబ్‌గా విశాఖ మారుతుందన్నారు. పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా కల్పించామని, టూరిజం రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఇదే సరైన సమయం అన్నారు.

# స్టీల్ ప్లాంట్ లో కేంద్ర మంత్రులు- కీలక పరిణామాలు, వాట్ నెక్ట్స్..!



అమరావతి : విశాఖ స్టీల్ ప్లాంట్ కేంద్రంగా కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కేంద్రం తాజాగా స్టీల్ ప్లాంట్ కు రూ 11,440 కోట్ల భారీ ప్యాకేజీని ప్రకటించింది. కానీ, ప్లాంట్ భవిష్యత్ పైన నమ్మకం కలగటం లేదు. ఈ సమయంలోనే కొన్ని కీలక అంశాలు చర్చకు వస్తున్నాయి. దీంతో.. కేంద్ర మంత్రి కుమార స్వామి ప్లాంట్ లో ఉన్నత స్థాయి సమావేశం ఏర్పాటు చేసారు. ప్లాంట్ అప్పులు .. ఆర్థిక పరిస్థితి.. ఉత్పత్తి పై క్లారిటీ ఇవ్వనున్నారు. అయితే, కార్మిక సంఘాలు మాత్రం ప్లాంట్ కు సొంతంగా గనులు కేటాయించాలని కోరుతున్నారు.

**ప్లాంట్ కు కేంద్ర మంత్రులు** : విశాఖ స్టీల్ ప్లాంట్ కు కేంద్ర మంత్రి కుమార స్వామి రావటం ఆసక్తి కరంగా మారుతోంది. విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం తదుపరి చర్యలపై అధికా రులతో సమీక్షించడంతోపాటు, కార్మిక సంఘాలతో సమావేశం అవుతారు. కేంద్రం ఇచ్చిన ప్యాకేజీ సద్వినియోగంతో పాటుగా పూర్తి స్థాయి ఉత్పత్తే లక్ష్యంగా దిశా నిర్దేశం చేయనున్నారు. అయితే, ప్లాంట్ కు కేంద్రం ప్యాకేజీ ఇచ్చినా కొన్ని కీలక అంశాల్లో పీటముడి కొనసాగుతోంది. దీంతో, ఇంకా ఉద్యోగుల్లో అయోమయం కొనసాగుతోంది. కేంద్రం ప్రకటించిన ప్యాకేజీ ఎలా వినియోగిస్తారనే అంశం పైన సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.

**ఎన్నో సందేహాలు** : ఆగస్టులో ప్రారంభిస్తామని ప్రకటించిన బ్లాస్ ఫర్నేస్-3 కోసం అవసరమైన ముడిపదార్థాలను ఇప్పుడే కొనేయడానికి యాజమాన్యం ప్రయత్నిస్తోంది. ఇందుకు బీజేపీ నేతలు కొందరు సహకారం అందిస్తున్నట్లు తెలుస్తోంది. తాజాగా ఉక్కు శాఖ కార్యదర్శి సందీప్ పౌండ్రీ ప్లాంటులో ఎంపిక చేసిన 250 మంది యువ ఎగ్జిక్యూటివ్ అధికారులతో సమావేశమయ్యారు. కేంద్రం ప్రకటించిన రూ.11,440 కోట్లు ప్యాకేజీని బ్యాంకుల రుణాలు, అప్పులు తీర్చడానికే ఉపయోగిస్తారని తెలుస్తోంది.. గతంలో ఇచ్చిన రూ.1,650 కోట్లు కూడా ఈ ప్యాకేజీలో భాగమేనని చెబుతున్నారు. ఫర్నేసులను నడపాల్సిన బాధ్యత ఉద్యోగులదేనని తేల్చేసారు.

**మంత్రి సమక్షంలో** : జీతాలు, బకాయిలు, ఇంక్రిమెం ట్లలో ప్రభుత్వం జోక్యం చేసుకోదని పేర్కొన్నారు. ప్లాంటుకు సొంత గనులు కేటాయించే పరిస్థితి లేదని స్పష్టం చేసినట్లు సమాచారం. సెయిల్‌లో విలీనం కుదరదని క్లారిటీ ఇచ్చారు. ప్లాంట్ ప్రయివేటీకరణ అంశం పార్లమెంట్ లో ఉందని.. ప్లాంట్ ను లాభాల్లోకి తీసుకురావాల్సిన బాధ్యత కార్మికులదేనని స్పష్టం చేసినట్లు సమాచారం. ఇప్పుడు కేంద్ర మంత్రులు ప్లాంట్ కు వస్తున్న వేళ కీలక అంశాలు వారి ముందుకు రానున్నాయి. ఉద్యోగుల పదోన్నతులతో పాటుగా..వీఆర్ఎస్ అంశం చర్చకు రానుంది. ప్లాంట్ ప్రయివేటీకరణ అంశం పైన ప్రధానంగా మంత్రి ముందు ప్రస్తావించాలని ఉద్యోగ సంఘాల నేతలు డిసైడ్ అయ్యారు. దీంతో..కుమార స్వామి ఏం తేల్చబోతున్నారనేది ఆసక్తి కరంగా మారుతోంది.

# ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన సైన్యం అగ్రరాజ్యానిదే.. మరి భారత్ స్థానం ఎంతంటే?



న్యూఢిల్లీ : 2025 ఏడాదికి సంబంధించి ప్రపంచంలోనే అత్యంత శక్తవంతమైన సైనిక శక్తి కలిగిన దేశాల జాబితా విడుదల అయింది. గ్లోబల్ ఫైర్ పవర్ ఇండెక్స్‌లో భారతదేశం ఒక ముఖ్యమైన సైనిక శక్తిగా వర్ణించబడింది. గ్లోబర్ ఫైర్ పవర్ ఇండెక్స్ లో ప్రపంచంలోని టాప్-5 అత్యంత శక్తివంతమైన సైనిక శక్తులలో ఇండియా చేర్చబడింది. సైనిక విభాగాలు, ఆర్థిక పరిస్థితి, లాజిస్టిక్స్ సామర్థ్యాలను సహా 60కి పైగా అంశాల అంచనా ఆధారంగా ర్యాంకింగ్ లు రూపొందించబడ్డాయని గ్లోబర్ ఫైర్ పవర్ వెబ్ సైట్ పేర్కొంది.

ప్రపంచ 4వ స్థానంలో భారత్

గ్లోబల్ ఫైర్ పవర్ ఇండెక్స్ ర్యాంకింగ్ ప్రకారం.. అగ్రరాజ్యమైన అమెరికా సైన్యం 0.0744 స్కోరుతో ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన సైనిక శక్తిగా మొదటి స్థానంలో నిలిచింది. ఆ తర్వాత రష్యా, చైనాలు ఉన్నాయి. భారత్ ప్రపంచంలోనే నాల్గవ అత్యంత శక్తివంతమైన సైనిక శక్తిగా నిలిచింది. భారత్ స్కోరు 0.1184గా ఉంది. దక్షిణ కొరియా టాప్-5 శక్తివంతమైన సైనిక శక్తులలో చోటు దక్కించుకుని ఐదో స్థానంలో నిలిచింది.

12వ స్థానంలో పాకిస్థాన్

భారత దాయాది దేశమైన పాకిస్థాన్ వద్ద అణ్వాయుధాలు ఉన్నప్పటికీ.. ప్రపంచంలోని టాప్-10 సైనిక శక్తులలో కూడా చోటు దక్కలేదు. గ్లోబల్ ఫైర్ పవర్ ఇండెక్స్ లో పాకిస్థాన్ బ్రెజిల్ కంటే దిగువన 12వ స్థానంలో ఉంది. వైమానిక దళం, నావికాదళం పరంగా కూడా ఇండియా పొరుగు దేశమైన పాకిస్థాన్ కంటే చాలా ముందుంది.

వెనుకబడిన పాక్..

పాకిస్థాన్ వైమానిక దళం ర్యాంకింగ్ లో 7వ స్థానంలో ఉండగా.. భారత వైమానిక దళం టాప్-5లో చోటు దక్కించుకుని నాల్గవ స్థానంలో నిలిచింది. భారత్ కు చెందిన నేవీ ప్రపంచంలో 6వ స్థానంలో ఉండగా.. పాకిస్థాన్ నావికాదళం 27వ స్థానంలో ఉంది. భారత మొత్తం సైనిక బలం 51.37 లక్షలు, ఇందులో 14.55 లక్షల మంది క్రియాశీల సైనికులు, 11.55 లక్షల మంది రిజర్వ్ సైనికులు ఉన్నారు. భారత ఆర్మీలో 21.97 లక్షల మంది సైనికులు, వైమానిక దళంలో 310575 మంది, నౌకాదళంలో 142251 మంది సైనికులు ఉన్నారు. ఇండియాలో 25.27 లక్షల మంది పారామిలిటరీ సిబ్బంది ఉన్నారు.పాకిస్థాన్ మొత్తం సైనిక బలం 17.04 లక్షలు కాగా.. 6.54 లక్షల మంది క్రియాశీల సైనికులు, 5.50 లక్షల మంది రిజర్వ్ సైనికులు ఉన్నారు. పాకిస్థాన్ సైన్యంలో 13.11 లక్షల మంది సైనికులు, వైమానిక దళంలో 78,128 మంది, నావికాదళంలో 124800 మంది సైనికులు ఉన్నారు. పాకిస్థాన్ లో 5 లక్షల పారామిలిటరీ దళాలు ఉన్నాయి. గ్లోబల్ మిలిటరీ పవర్ ర్యాంకింగ్ లో బ్రిటన్ ఆరో స్థానంలో, ఫ్రాన్స్ 7వ స్థానంలో, జపాన్ 8 స్థానంలో, టర్కీ 9వ స్థానంలో,ఇటలీ 10వ స్థానంలో నిలిచాయి.

అత్యంత శక్తివంతమైన సైనిక శక్తి కలిగిన టాప్-10 దేశాలు ఇవే..

1.అమెరికా
2.రష్యా
3.చైనా
4. భారత్
5.దక్షిణ కొరియా
6.బ్రిటన్
7.ఫ్రాన్స్
8.జపాన్
9.టర్కీ
10.ఇటలీ

# Beyond the 70-hour workweek: Redefining productivity

Fostering efficacy, accountability and a strong sense of ownership plays a big role in cultivating a productive and innovative workforceRecent statements by prominent Indian business leaders advocating for extended work hours have sparked significant debate across the industries and political sphere. Infosys founder Narayana Murthy suggested a 70-hour workweek for the younger generation, while Larsen & Toubro chairperson S N Subrahmanyan pushed the idea further, proposing a 90-hour work-week, including Sundays. While their intent—to encourage competitiveness and efficiency—is commendable, the emphasis on extended work hours misses a crucial point: the number of hours worked is not the primary determinant of success. Efficacy, accountability, trust and a spirit of ownership are far more vital in creating a productive and competitive workforce.The Fallacy of "More Hours Equals More Productivity"Globally, data and research have consistently shown that longer working hours do not directly correlate with increased productivity. According to a study by the Organisation for Economic Co-operation and Development (OECD), countries with shorter average work hours often rank higher in productivity. For instance, Germany—known for its robust industrial base—averages 34.6 hours of work per week and boasts one of the highest productivity levels in the world. In contrast, countries like Mexico, where workweeks stretch beyond 42 hours, report significantly lower productivity rates.The human brain has a finite capacity for sustained focus and creative thinking. Prolonged hours often lead to diminishing returns, increased burnout, and higher rates of errors. Studies by the World Health Organization (WHO) have also highlighted the adverse health effects of excessive work hours, linking them to cardiovascular diseases and mental health disorders.Moreover, the concept of presenteeism—being physically present but mentally disengaged—is an often-overlooked consequence of extended work hours.
Overworked employees may appear productive but are less likely to deliver high-quality output. This underscores the importance of optimising work hours for maximum efficacy rather than simply extending them.What Truly Drives Productivity? Instead



of focusing on quantity, business leaders should shift the discourse to quality. Productivity is not about the time spent at a desk or shop floor but what is achieved during that time. Three key factors contribute to this:

1. Efficacy: Efficacy emphasises doing things right rather than simply doing more. This involves leveraging technology, optimising workflows, and fostering a culture of continuous improvement. Organisations like Toyota have championed this principle through methodologies such as Lean and Kaizen, which focus on reducing waste and enhancing efficiency.

2. Accountability: Empowering employees to take ownership of their work fosters accountability. When individuals feel responsible for outcomes, they naturally align their efforts toward achieving goals. Google's OKR (Objectives and Key Results) framework exemplifies how clearly defined goals and transparent accountability can drive exceptional results. A sense of accountability ensures that time is used effectively and results are prioritised over mere activity.

3. Ownership Spirit: A sense of ownership transforms employees from passive participants to proactive contributors. This requires building a culture where employees feel their work has a purpose and their contributions are valued. Startups often exemplify this culture, with employees going above and beyond not because of long hours but because they believe in the company's mission. When employees feel emotionally invested, their creativity and commitment naturally increase, making the organisation more competitive.

The Role of Work-Life Balance

Work-life balance is not a "luxury" but a necessity for sustained performance. The Harvard Business Review notes that employees with balanced lives demonstrate 21 per cent greater productivity and are 57 per cent less likely to experience burnout. Moreover, a healthy work-life balance fosters creativity, problem-solving, and emotional resilience—all essential traits in today's dynamic business environment. Countries and companies that respect the need for work-life balance are reaping the rewards. For example, Scandinavian nations, with their strong emphasis on work-life balance, consistently outperform others on innovation and competitiveness indices. Similarly, companies like Microsoft Japan, which experimented with a four-day workweek, reported a 40 per cent increase in productivity while reducing electricity costs and boosting employee satisfaction.Flexible working arrangements are becoming increasingly prevalent worldwide. The rise of hybrid work models in the post-pandemic world has shown that flexibility and accountability coexist and thrive. This shift highlights that the hours worked and the autonomy, trust, and resources provided to employees drive results. Leaders must embrace these new paradigms rather than revert to outdated notions of success linked solely to time spent at work.

Lessons from History

Historical evidence further undermines the argument for excessively long work hours. During the Industrial Revolution, labour movements fought for the eight-hour workday, recognising that overworking led to physical exhaustion and declining efficiency. The founder of Ford Motor Company, Henry Ford's decision to implement a five-day, 40-hour workweek in the 1920s was driven not by altruism but by a realisation that well-rested employees were more productive and innovative. His approach improved productivity and set a precedent for modern labour practices. In the 21st century, technology has amplified this principle. Automation, artificial intelligence, and digital tools enable employees to accomplish in hours what once took days. Instead of relying on human endurance, organisations should not focus on integrating these tools to enhance productivity and free up employees for strategic, high-value tasks.Reimagining Competitiveness India's demographic dividend presents a unique opportunity to shape the future of work. With one of the world's youngest workforces, the focus should be on enhancing skills, fostering creativity, and nurturing an entrepreneurial mindset—not on extending work hours.By investing in upskilling programs, digital tools, and robust processes, Indian businesses can boost productivity without exhausting their workforce. Additionally, introducing flexible work arrangements can help tap into employees' diverse needs while improving engagement and output.

Addressing the Challenges

While advocating for shorter or optimised work hours, it is essential to acknowledge the challenges. Industries with high operational demands, such as manufacturing and healthcare, may find it challenging to reduce work hours without compromising service delivery. In such cases, solutions like staggered shifts, better workforce planning, and investment in automation can help balance operational needs with employee well-being. Similarly, small and medium enterprises (SMEs) with limited resources may perceive shorter work hours as a risk to productivity. However, even these organisations can benefit from adopting efficiency-focused strategies like process optimisation and targeted skill development.The Way ForwardAs a moderate business leader, I firmly believe that success stems from striking the right balance between ambition and sustainability.While hard work and dedication are indispensable, they must be guided by innovative strategies, supportive cultures, and a focus on outcomes. Asking employees to clock 70 or 90 hours a week may yield short-term results, but it risks long-term consequences in the form of burnout, disengagement, and declining health.Let's redirect the conversation from "hours worked" to "value created." By fostering efficacy, accountability, trust and an ownership spirit, Indian businesses can achieve competitiveness and efficiency while respecting the well-being of their greatest asset—their workforce. After all, it's not the hours you put in but what you put into the hours that truly counts.

RNI : APBIL/2023/86665
రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# Crowdfunding can transform science research funding

By connecting directly with the public, crowdfunding offers researchers an opportunity to explore bold ideas fueled by passionThe conventional research funding model, which is primarily dependent on government grants and institutional allocations, is currently under increasing scrutiny. Scientists and innovators frequently find themselves facing competition for a diminishing pool of resources as budgets tighten and priorities shift in numerous regions of the globe.A novel paradigm is emerging, one that is influenced by the digital economy: crowdfunding for research. Is it possible that this community-driven, decentralised approach could revolutionise the way we finance science? Government funding has been a cornerstone of scientific research across the globe, particularly in the domain of basic research. This funding plays a vital role in driving innovation, supporting the exploration of fundamental scientific principles, and fostering advancements that often serve as the foundation for applied research and technological development. Despite its critical importance, accessing government research grants presents significant challenges for scientists and institutions, making it a complex and often time-consuming endeavour.The exhaustive application process is one of the foremost difficulties in securing government funding. Researchers must navigate hectic administrative paperwork, including filling out detailed forms, providing extensive documentation, and adhering to strict procedural guidelines. This bureaucratic overhead often becomes a distraction, diverting researchers' time and energy away from their primary focus—scientific discovery.Writing and refining grant proposals, ensuring compliance with submission requirements, and coordinating with institutional administrators consume weeks or even months. This process can be overwhelming for many scientists, particularly those involved with teaching responsibilities or other professional commitments.Another challenge is the influence of governmental policy on funding priorities. The allocation of research funds is often tied to the strategic objectives of the ruling government. This means that researchers must tailor their proposals to align with themes or areas of focus

# From vision to reality: How good governance is transforming education in India

Vajpayee's vision of a 'New India,' anchored in democratic principles and citizen-centric governance is giving a new look to the educationTen years ago, Prime Minister Narendra Modi set forth his vision of sushasan (good governance), calling it "the key to a nation's progress." He declared December 25, former PM Atal Bihari Vajpayee's birth anniversary, as Good Governance Day. Vajpayee had envisioned a "New India" where the government would embody the principles of democracy and development, emphasising citizen-centric decision-making, transparency, and public participation.Put simply, good governance means that the day-to-day functioning of the government is effective, transparent, and accountable, which, in the modern age naturally includes e-governance and digital empowerment. In fact, in the context of a welfare government functioning in a vastly unequal society, good governance is fundamental for ensuring sustainable development, social justice, and the protection of human rights.In 2019, India also adopted a metric called the Good Governance Index (GGI) to track and compare governance among the states and union territories across ten key sectors. The 11th Good Governance Day presents an apt moment to pause and reflect on the state of governance in one of the most critical sectors—



education. Even though Human Resource Development, composed of indicators like "quality of education" and "elementary school retention rate," is one of the ten key sectors covered by the GGI, a close look at India's education governance reveals substantial room for improvement, particularly at the school level.Vajpayee's commitment to education was evident during his tenure as Prime Minister—he pioneered the landmark Sarva Shiksha Abhiyan (SSA) in 2002, which emphasised universal school enrollment and went on to form the cornerstone of the Right to Education (RTE) Act, 2009. Building decisively on this foundation, Prime Minister Modi's leadership has elevated education to new heights through bold reforms.The introduction of the National Education Policy (NEP) 2020, along with the NIPUN Bharat Mission, has revolutionised the approach to foundational learning. This shift is being carefully monitored through multiple assessment initiatives - states have implemented third-party evaluations, while programs like CBSE's SAFAL, the National Achievement Survey, and Gujarat's groundbreaking Vidya Samiksha Kendra (VSK) use cutting-edge technology to track progress systematically. These assessment systems have revealed both progress and persistent challenges in our education system.The data highlights critical areas that need attention, particularly in learning outcomes. Various learning surveys show that over 5 crore elementary-grade students lack foundational literacy and numeracy skills. Learning gaps for these children only keep widening as they progress through grades with a weak foundation. It is then unsurprising that almost 33 per cent of Grade VIII students are unable to read simple sentences or do basic arithmetic.Recognising these challenges, PM Modi's administration has taken a step through the State School Standards Authority (SSSA), recommended in the NEP 2020, which emerges as a pivotal reform to enhance India's school governance standards. The proposed SSSA would be an independent quality regulator for all schools, both public and private. One of the key functions of the SA is to ensure public disclosure of school performance data for all schools through a digital portal.With all schools being held to clear and uniform quality standards and policymakers being informed by data-driven insights, educational resources will be used more efficiently. The SA can create a culture of transparency where parents are active participants in their children's education.With its emphasis on streamlining bureaucracy, focusing on outcomes rather than inputs, and integrating technology to reduce administrative burdens, not only does it embody Prime Minister Modi's ideal of "minimum government, maximum governance". A pertinent example is the set of eight principles of good governance recommended by the United Nations Economic and Social Commission for Asia and the Pacific (UNESCAP)—participation, rule of law, transparency, accountability, equity, effectiveness, consensus, and responsiveness.As the nation observes Good Governance Day, the call to action is clear: states must embrace the SA to realise the shared vision of a "New India," where quality education is a right, not a privilege.

# India's New Trade paradigm with the us

India faces new challenges from the Trump's tough stance, spurring urgent talks on tariffs and trade The year gone by saw some crucial path-altering elections in nearly 70 of the most powerful democracies in the world. Some of the most populous countries led by India and including the US, Bangladesh, Indonesia etc. voted for a leadership of their choice in 2024. While the Indian electorate chose to renew another 5-year term for Prime Minister Modi (albeit with a less-than-expected mandate), Bangladesh too renewed its faith in Sheikh Hasina ( who was accused of rigging the electoral process to retain power), which ultimately led to her been thrown out in a coup. In a highly polarised election ground, in the US, the incumbent President a front runner for the top job at the white house, pulled out near the finish line, leaving his second in command the Vice President to throw her hat in the ring against a mighty opponent Donald Trump. The US electorate gave a clear mandate for Donald Trump to lead the new global order for the US. Donald Trump's clear victory in the US elections, now potentially could lead to several multilateral, bilateral rejigs, around the globe. President-elect has already nominated several friends and allies from the past, in some of the top jobs.He has threatened high tariffs for Canada and Mexico while joking that the former is another state of the US. He has strong views on India's trade surplus with the US which is already an issue of concern for Indian officials. Several Indian ministries were in a huddle in the last week of the year 2024, trying to assess the amount of exports from their respective sectors, while looking at the tariffs imposed on US imports. New Delhi-based policy research institute Research and Information System for Developing Countries (RIS) spent the last day of the year discussing 'Trade Tariff and Trump'. Several recommendations were made by the panel of experts regarding the future of India-US bilateral trade relations. A press release from the event highlighted in the first paragraph that "India should have comprehensive engagement with the US, as new administration led by President-elect Trump takes over. India should explore a comprehensive new institutional framework to address the multiple issues that arise from trade, investment, technology and finance linkages. India should urgently consider appointing a Task Force or create other institutional mechanisms



that bring in domestic policy coherence on these lines." In an unrelated development, India's External Affairs Minister Jaishankar spent the last week of the year in the US, meeting key presidential nominees for the incoming Trump administration and also attending the last foreign affairs ministers meeting under President Biden, even though QUAD as the framework was empowered by Trump Presidency 1.0.The policy research institute RIS has cautioned to not respond with any knee-jerk reactions, to possible volatile statements emerging from Washington, immediately after President Trump's swearing-in, instead, it suggests "India may need to plan first, plan hard, and yet plan fast." An agile, business approach may be the best way forward to dealing with the incoming administr ation.It may also be worthwhile to note that the Indian government should reconsider some of the non-tariff barriers it imposes on imports in the form of regulatory compliances and compulsory testing etc. To avert losses, tie up with our US importers need to be strengthened so that they lobby for their own needs. However, low technology products have high US tariffs. We may be left with an avenue there to improve our participation in the value chains being built up in the US manufacturing sector. "A diversification of markets for Indian products may be needed, which could also have a sectoral focus. India can focus on exporting a certain bunch of products to say the Gulf Nations or the ASEAN group of countries depending on the price advantage. Some hedges need to be built to prevent any major hit of Trump tariffs.

RNI : APBIL/2023/86665
రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM










## కిక్కిరిసిన స్టేడియం.. దద్దరిల్లిన ఆర్సీబీ నామస్మరణం!



టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ రంజీ మ్యాచ్‌కు అనూహ్య ప్రేక్షకాదరణ లభించింది. 12 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత విరాట్ కోహ్లీ రంజీ బరిలో నిలవగా.. ఈ మ్యాచ్‌ను ప్రత్యక్షంగా చూసేందుకు అభిమానులు పోటెత్తారు. తమ అభిమాన ఆటగాడిని ప్రత్యక్షంగా చూసేందుకు వేలాదిగా తరలివచ్చారు.దాంతో ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం ప్రేక్షకులతో కిక్కిరిసిపోయింది. విరాట్ కోహ్లీ, ఆర్సీబీ నామస్మరణతో స్టేడియం దద్దరిల్లుతోంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి.గత మూడు నెలలుగా టీమిండియా దారుణంగా విఫలమవుతుండటంతో బీసీసీఐ కఠిన నిబంధనలను తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. అందుబాటులో ఉన్న టీమిండియా ఆటగాళ్లంతా దేశవాళీ క్రికెట్ ఆడాలని బీసీసీఐ అల్టిమేటం జారీ చేసింది. దాంతో అంతర్జాతీయ టీ20లకు వీడ్కోలు పలికిన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు రంజీ ట్రోఫీ ఆడాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఈ ఇద్దరితో పాటు ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్‌కు దూరంగా ఉన్న టీమిండియా ఆటగాళ్లు కూడా రంజీ ట్రోఫీ బరిలోకి దిగాల్సి వచ్చింది. ఇప్పటికే స్టార్ ఆటగాళ్లంతా దేశవాళీ క్రికెట్‌లోకి రీఎంట్రీ ఇచ్చారు. అయితే మెడ నొప్పితో గత రంజీ మ్యాచ్ ఆడని కోహ్లీ.. గురువారం సౌరాష్ట్రతో ప్రారంభమైన ఆఖరి లీగ్ రంజీ మ్యాచ్‌లో ఢిల్లీ తరఫున బరిలోకి దిగాడు.ఈ మ్యాచ్‌కు ప్రేక్షకులను అనుమతించడంతో ఫ్యాన్స్ పోటెత్తారు. ఎలాంటి రుసుము లేకుండా ఉచితంగా ప్రవేశం కల్పించడంతో వేలాది సంఖ్యలో అభిమానులు హాజరయ్యారు. ఉదయం 3 గంటల నుంచే స్టేడియం బయట క్యూ కట్టారు. కోహ్లీ, ఆర్సీబీ అంటూ నినాదాలు చేస్తున్నారు. ఢిల్లీ స్టేడియంలోని ప్రతీ స్టాండ్ ప్రేక్షకులతో నిండిపోయింది. భద్రతా కారణాలతో కొంత మంది అభిమానులు పోలీసులు అనుమతించలేదని తెలుస్తోంది.ఓ ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌కు భారీ సంఖ్యలో ప్రేక్షకులు హాజరవ్వడం ఇదే తొలిసారని కామెంటేటర్లు తెలిపారు. స్టేడియానికి భారీ సంఖ్యలో హాజరైన అభిమానులకు విరాట్ కోహ్లీ ధన్యవాదాలు తెలిపాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. కోహ్లీ ఫామ్‌లో లేకపోయినా.. అతనిపై అభిమానం జనాలకు తగ్గలేదని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. 'ఏంటయ్యా ఇది.. ఒక మనిషిని ఇంతలా ఆరాధిస్తారా?'అనే మీమ్స్‌ను ట్రెండ్ చేస్తున్నారు.ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఢిల్లీ ఫీల్డింగ్ ఎంచుకోగా.. బ్యాటింగ్‌కు దిగిన సౌరాష్ట్ర 21 పరుగులకే 3 వికెట్లు కోల్పోయింది. నవ్‌దీప్ సైనీ ఓ వికెట్ తీయగా.. సిద్ధాంత్ శర్మ రెండు వికెట్లు పడగొట్టాడు. కోహ్లీ కోసమే ఈ మ్యాచ్‌ను జియోసినిమా ప్రత్యక్ష ప్రసారం చేస్తుండటం విశేషం. ముందుగా ఈ మ్యాచ్‌కు లైవ్ లేకపోగా.. కోహ్లీ బరిలోకి దిగుతుండటంతో అతని క్రేజ్‌ను క్యాష్ చేసుకునేందుకు జియో సినిమా ముందుకు వచ్చింది.

## చరిత్ర సృష్టించిన స్టీవ్ స్మిత్.. సచిన్‌కు సాధ్యం కాని వరల్డ్ రికార్డ్ సొంతం!

ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ చరిత్ర సృష్టించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో మరే క్రికెటర్‌కు సాధ్యం కాని రికార్డ్‌ను సాధించాడు. టెస్ట్ క్రికెట్‌లో 10 వేల పరుగుల మైలు దాటి ఈ వరల్డ్ రికార్డ్‌ను అందుకున్నాడు. టెస్ట్‌ల్లో 10 వేల పరుగులు.. వన్డేల్లో 5వేల పరుగులు.. టీ20ల్లో 1000 కంటే ఎక్కువ పరుగులు చేయడంతో పాటు అంతర్జాతీయ క్రికెట్‌లో 50కి పైగా వికెట్లు తీసిన ఏకైక ఆటగాడిగా స్టీవ్ స్మిత్ చరిత్రకెక్కాడు.శ్రీలంకతో గాలే వేదికగా జరుగుతున్న తొలి టెస్ట్ ద్వారా స్మిత్ ఈ ఫీట్ సాధించాడు. ఈ మ్యాచ్‌లో స్మిత్(104 బ్యాటింగ్) అజేయ శతకంతో చెలరేగాడు. ఈ మ్యాచ్‌లో చేసిన తొలి పరుగుతోనే అతను 10 వేల పరుగుల మైలు రాయిని అందుకున్నాడు.భారత్‌తో జరిగిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలోనే అతను ఈ ఫీట్ సాధించాల్సి ఉండగా.. సిడ్నీ టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో 4 పరుగులకే వెనుదిరిగాడు. దాంతో 9,999 పరుగుల వద్ద నిలిచిపోయాడు. శ్రీలకంతో జరుగుతున్న మ్యాచ్‌లో 10 వేల పరుగుల మైలురాయితో పాటు 35వ టెస్ట్ శతకాన్ని అందుకున్నాడు. గతంలో ఆస్ట్రేలియా తరఫున 10 వేల పరుగుల మైలురాయి దాటిన అలెన్ బోర్డర్, స్టీవ్ వా, రికీ పాంటింగ్‌ల సరసన నిలిచాడు. టెస్ట్‌ల్లో 10 వేల పరుగులు చేసిన నాలుగో ఆసీస్ ఆటగాడిగా.. 15వ అంతర్జాతీయ ప్లేయర్‌గా స్మిత్ గుర్తింపు పొందాడు.అయితే స్మిత్‌లా మూడు ఫార్మాట్లలో 10 వేలు, 5 వేలు, 1000కి పైగా పరుగులతో పాటు 50 వికెట్లు తీసిన వారు లేరు. సంగక్కర, జయవర్దనే మూడు ఫార్మాట్లలో ఇలా పరుగులు చేసినా 50 వికెట్లు తీయలేదు. సచిన్ టెండూల్కర్ వికెట్లు తీసిన టీ20ల్లో 1000 పరుగులు సాధించలేదు. అతను ఒకే ఒక్క అంతర్జాతీయ టీ20 ఆడాడు. మరోవైపు రోహిత్, కోహ్లీ ఇంకా టెస్ట్‌ల్లో 10 వేల పరుగులు అందుకోలేదు. అంతేకాకుండా అంతర్జాతీయ క్రికెట్‌లో 50 వికెట్లు తీయలేదు. దాంతో ఈ ప్రత్యేకమైన రికార్డ్ స్మిత్ పేరిట నమోదైంది.మ్యాచ్‌ల పరంగా అత్యంత వేగంగా 10 వేల పరుగుల మైలురాయిని నమోదు చేసిన రెండో బ్యాటర్‌గా కూడా స్మిత్ రికార్డ్ సాధించాడు. శ్రీలంక మాజీ బ్యాటర్ కుమార సంగక్కరతో సమంగా 115వ టెస్ట్‌లోనే స్మిత్ ఈ ఫీట్ సాధించగా.. బ్రియాన్ లారా మాత్రం 111వ టెస్ట్‌ల్లో ఈ మార్క్ దాటి అగ్రస్థానంలో ఉన్నాడు.అంతర్జాతీయ టెస్ట్‌ల్లో పరుగుల జాబితాలో సచిన్ టెండూల్కర్ (15, 921) టాప్‌లో కొనసాగుతుండగా.. రికీ పాంటింగ్(13,378), జాక్వస్ కలిస్(13,289), రాహుల్ ద్రవిడ్(13,288), జో రూట్(12, 972) టాప్-5లో ఉన్నారు. ఈ జాబితాలో స్మిత్(10,103) 14వ స్థానంలో ఉన్నాడు. మరో 20 పరుగులు చేస్తే గవాస్కర్‌ను అధిగమించనున్నాడు.

## హిట్ కొట్టి తెలుగులో మరో ఛాన్స్ కొట్టేసిన హర్యానా భామ



హర్యానా భామ యుక్తి తరేజాకు తెలుగులో ఓ మంచి ఛాన్స్ దక్కింది. తను హీరోయిన్ గా నటించిన మలయాళీ సినిమా మార్కో భారీ హిట్ గా నిలిచింది. ఆ సినిమా హిట్ అవడంతో యుక్తికి ఇప్పుడు తెలుగులో మరో అవకాశం దక్కింది. ఎందుకంటే యుక్తి తరేజా ఇప్పటికే తెలుగులో ఓ సినిమా చేసింది. కానీ ఆ సినిమా హిట్ కాకపోవడంతో తర్వాత టాలీవుడ్ లో కనిపించకుండా పోయింది.నాగశౌర్య హీరోగా 2023లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన రంగబలి సినిమాలో యుక్తినే హీరోయిన్. రంగబలి సినిమా తర్వాత యుక్తికి తెలుగులో వరుస ఆఫర్లు వస్తాయని అందరూ అనుకున్నారు కానీ అమ్మడికి లక్ కలిసిరాకపోవడంతో టాలీవుడ్ నుంచి ఆఫర్లు రాలేదు. ఈ గ్యాప్ లో యుక్తి మలయాళంలో చేసిన మార్కో సినిమా రీసెంట్ గా రిలీజై మంచి హిట్ అందుకుంది.ఇప్పుడు మార్కో సినిమా హిట్ అవడంతో అందరి ఫోకస్ యుక్తి తరేజా వైపు మళ్లింది. ఈ నేపథ్యంలో అమ్మడిని కిరణ్ అబ్బవరం సినిమాలో హీరోయిన్ గా ఎంపిక చేసినట్టు తెలుస్తోంది. రాజేష్ దండా నిర్మించనున్న కె ర్యాంప్ సినిమా కోసం యుక్తిని తీసుకున్నట్లు సమాచారం. కె ర్యాంప్ కథ బాగా వచ్చిందని ఆల్రెడీ టాక్ వినిపిస్తుంది.ఈ సినిమా కూడా హిట్ అయితే యుక్తికి తెలుగు నుంచి అవకాశాలు క్యూ కట్టే ఛాన్సుంది. 2019లో మోడలింగ్ తో కెరీర్ ను స్టార్ట్ చేసిన అమ్మడు తర్వాత ఎంటీవీ సూపర్ మోడల్ ఆఫ్ ది ఇయర్ లో 4వ ప్లేస్ సాధించి అందరినీ ఆకర్షించింది. తర్వాత ఎన్నో కమర్షియల్ యాడ్స్ లో నటించగా ఆ టైమ్ లోనే యుక్తికి నాగశౌర్య సరసన నటించే అవకాశం దక్కింది.హర్యానాకు దగ్గరలోని కైతల్ ప్రాంతంలో పర్వీన్ తరేజా, రీటా తరేజా జంటకు 2000వ సంవత్సరంలో జన్మించిన యుక్తి తరేజా యాక్టింగ్ పై ఉన్న ఇంట్రెస్ట్ తో మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత ఇమ్రాన్ హష్మీ చేసిన లూట్ గయే మ్యూజిక్ ఆల్బమ్ లో మొదటిసారిగా కనిపించింది. ఆ సాంగ్ లో తనకు స్క్రీన్ స్పేస్ తక్కువైనప్పటికీ తర్వాత మాత్రం అమ్మడికి పలు ఆఫర్లు దక్కాయి.

## వెంకీ మామకు ఇప్పుడు అసలైన పరీక్ష..!



వెంకటేష్ సాలిడ్ కమర్షియల్ సక్సెస్ కొట్టి చాలా కాలం అయ్యిందని ఫ్యాన్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్న సమయంలో వచ్చిన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా రికార్డ్‌లు బ్రేక్ చేసింది. ఫ్యాన్స్ కోరుకున్న సాలిడ్ కమర్షియల్ హిట్‌కి రెండు మూడు రెట్ల అధికంగానే వసూళ్లు సాధించింది. ఇతర హీరోలు వందల కోట్ల వసూళ్లు సాధిస్తూ దూసుకు పోతుంటే వెంకటేష్ మాత్రం వరుస ఫ్లాప్స్‌తో నిరాశ పరుస్తూ వచ్చారు. సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు, ఎఫ్ 2 సినిమాలు వంద కోట్ల వసూళ్లు సాధించినా అవి మల్టీస్టారర్ సినిమాలు కావడంతో వెంకీకి పూర్తి స్థాయి క్రెడిట్ దక్కలేదు. అందుకే వెంకీ వంద కోట్ల సినిమా కోసం ఫ్యాన్స్ ఎదురు చూశారు.వంద కోట్ల సినిమా కోసం ఎదురు చూస్తున్న వెంకటేష్ ఫ్యాన్స్‌కి దర్శకుడు అనిల్ రావిపూడి ఏకంగా రూ.300 కోట్ల వసూళ్లను ఇచ్చాడు. సీనియర్ హీరోల్లో అత్యధిక వసూళ్లు సాధించిన హీరోగా వెంకటేష్ రికార్డ్ సొంతం చేసుకున్నారు. చిరంజీవి వద్ద ఉన్న పలు రికార్డ్‌లను వెంకటేష్ ఒకే ఒక్క సినిమాతో దక్కించుకున్నారు. సంక్రాంతి కానుకగా వచ్చిన సంక్రాంతికి వస్తున్నాం సినిమా ఫ్యామిలీ ఆడియన్స్‌ని అలరించింది. థియేటర్ల వద్ద అన్ని వయసుల వారు క్యూ కట్టారు. ఏళ్ల తరబడి సినిమాకు వెళ్లని వారు సైతం ఈ సినిమా థియేటర్‌లో చూసేందుకు బాక్సాఫీస్ వద్ద నిల్చున్నారు. అంతటి విజయాన్ని సొంతం చేసుకున్న ఈ సినిమా వెంకీ మామకి మరింత బాధ్యత పెంచింది.చాలా కాలం తర్వాత వచ్చిన హిట్‌ను నిలుపుకోవడం కోసం వెంకటేష్ కథల ఎంపిక విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ సినిమా కంటే ముందు యాక్షన్‌తో పాటు పలు జోనర్‌లలో సినిమాలను చేసిన వెంకటేష్‌కి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌తోనే సక్సెస్ దక్కింది. కనుక ముందు ముందు కూడా ఫ్యామిలీ ఆడియన్స్‌ని దృష్టిలో ఉంచుకుని సినిమాలు చేస్తే బాగుంటుంది అనే అభిప్రాయంను ఫ్యాన్స్ వ్యక్తం చేస్తున్నారు. వెంకటేష్ సన్నిహితులు సైతం అదే ఉద్దేశ్యంతో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే వెంకీ నిర్ణయం ఏంటి అనేది మాత్రం క్లారిటీ రావాల్సి ఉంది.ఇప్పటికే సంక్రాంతికి వస్తున్నాం సినిమాకు సీక్వెల్ ఉంటుందని అధికారికంగా ప్రకటన వచ్చింది. అయితే అది రావడానికి చాలా సమయం ఉంది. ఆ గ్యాప్‌లో వెంకటేష్ కనీసం రెండు సినిమాలు చేయాల్సి ఉంది. కనుక ఈ సక్సెస్‌ను కంటిన్యూ చేయడం కోసం వెంకటేష్ ఎంచుకునే కథలు కీలకంగా మారనున్నాయి. వెంకటేష్‌కి పలువురు దర్శకులు కథలు చెప్పి ఉన్నారు. గతంలో పలు కథలకు ఓకే చెప్పిన వెంకటేష్ ఇప్పుడు సందిగ్దంలో పడ్డట్లుగా తెలుస్తోంది. ఈ ఏడాది మరో సినిమాతో రావాలని భావిస్తున్న వెంకటేష్ త్వరలోనే ఏదో ఒక కథకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. ఆ కథ ఏంటి, ఆ దర్శకుడు ఎవరు అనేది చూడాలి. సంక్రాంతికి వస్తున్నాం సక్సెస్‌ని కంటిన్యూ చేసే స్థాయిలో వెంకీ మామ తదుపరి సినిమా ఉండాలంటే అద్భుతమైన మరో ఫ్యామిలీ స్టోరీ కావాలి. మరి ఆ స్థాయి స్టోరీని ఎవరు తీసుకు వస్తారు అనేది చూడాలి.

## తండేల్ ట్రైలర్ కు ట్రెమండస్ రెస్పాన్స్.. ప్రమోషన్స్ వేరే లెవెల్..



టాలీవుడ్ యంగ్ హీరో అక్కినేని నాగచైతన్య, హీరోయిన్ సాయి పల్లవి జంటగా మరోసారి నటిస్తున్న లేటెస్ట్ మూవీ తండేల్. ఇప్పటికే లవ్ స్టోరీ మూవీతో ఆడియన్స్ ను అలరించిన ఆ జోడీ.. ఇప్పుడు స్క్రీన్ పై సందడి చేసేందుకు సిద్ధమవుతున్నారు. యంగ్ డైరెక్టర్ చందూ మొండేటి దర్శకత్వం వహిస్తున్న తండేల్ ఫిబ్రవరి 7వ తేదీన థియేటర్లలోకి రిలీజ్ కానుంది.పీరియాడిక్ లవ్ స్టోరీగా రూపొందుతున్న తండేల్ ను ప్రముఖ గీతా ఆర్ట్స్ బ్యానర్ పై స్టార్ ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పిస్తుండగా.. బన్నీ వాసు నిర్మిస్తున్నారు. రిలీజ్ డేట్ దగ్గరపడుతున్న కొద్దీ మేకర్స్.. ప్రమోషన్స్ ను ఫుల్ జోష్ తో నిర్వహిస్తున్నారు. వేరే లెవెల్ కంటెంట్ తో ఆడియన్స్ ను మెప్పిస్తున్నారు. సినిమాపై పాజిటివ్ బజ్ క్రియేట్ చేస్తున్నారు.మ్యూజికల్ ప్రమోషన్స్ లో భాగంగా ఇప్పటి వరకు మేకర్స్ రిలీజ్ చేసిన మూడు సాంగ్స్ కూడా ఛార్ట్ బస్టర్ గా నిలిచాయి. నెవ్వర్ బిఫోర్ అనేలా మెప్పిస్తున్నాయి. కచ్చితంగా అందరి మదిలో నిలిచి పోయేలా ఉన్నాయి. అదే సమయంలో మేకర్స్ రీసెంట్ గా ట్రైలర్ ను రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. ప్రేక్షకుల నుంచి ట్రెమండస్ రెస్పాన్స్ అందుకుని దూసుకుపోతోంది.24 గంటల్లో 9.47 మిలియన్ వ్యూస్ మార్క్ ను తండేల్ ట్రైలర్ అందుకుంది. ఇప్పుడు కూడా అదే జోష్ లో సందడి చేస్తోంది. దీంతో ట్రైలర్ గురించే అంతా మాట్లాడుకుంటున్నారు. కరెక్ట్ టైమ్ లో ట్రైలర్ రిలీజ్ చేశారని, సరైన రీతిలో మేకర్స్ కట్ చేశారని కొనియాడుతున్నారు. దీని బట్టి తండేల్ మేకర్స్.. ప్రమోషన్స్ విషయంలో సక్సెస్ అయ్యారని చెప్పాలి.మొత్తానికి సినిమాకు గాను.. మేకర్స్ అగ్రెసివ్ గా ప్రమోట్ చేస్తున్నారు. అయితే తండేల్ మూవీ తెలుగుతో పాటు తమిళం, హిందీ భాషల్లో రిలీజ్ అవుతోంది. అందులో భాగంగా నేడు చెన్నైలో ఈవెంట్ నిర్వహించనున్నారు. తమిళ ట్రైలర్ ను కోలీవుడ్ అగ్ర హీరో కార్తి రిలీజ్ చేయనున్నారు. ఆ తర్వాత శుక్రవారం.. ముంబైలో ఈవెంట్ జరపనున్నారు.బాలీవుడ్ స్టార్ హీరో అమీర్ ఖాన్.. ముంబై ఈవెంట్ కు రానున్నారు. ఇక తెలుగు ఈవెంట్ కు మేకర్స్ అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. అదే సమయంలో నాగ చైతన్య.. పలు టీవీ గేమ్ షోస్ లో కూడా పాల్గొని సందడి చేస్తున్నారు. మొత్తానికి తండేల్ మేకర్స్.. ఓ రేంజ్ లో ప్రమోషన్స్ నిర్వహిస్తున్నారని చెప్పాలి. భారీ హిట్ కొట్టాలనే టార్గెట్ తో తమదైన ప్లాన్ తో ముందుకు వెళ్తున్నారు. మరి ఎలాంటి విజయం సాధిస్తారో తెలియాలంటే మరికొన్ని రోజులు వెయిట్ చేయాల్సిందే.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM